నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి ®
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

Tuesday 21-5-2024 Pages :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 43 Rs 6.00




# Double Knot On Telangana

# PCC President Post

- •Can Addanki get chance?•Again obstructions from opponents
- •Can other leaders accept the candidature of Addanki?
- •Is there any chance for Sitakka?•Will Jaggareddy stay calm?
- •Is there any chance for Hanumanna again?
- •How far Chief Minister influence workout?
- •Will party follow the social justice?
- •Can Congress give Chance 'Madigas'?
- •Is there any chance for BCs?•All remain stalwarts.
- •Selection of PCC President is somewhat difficult

Scan QR to hear and read this news in our Netidhatri



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

HYDERBAD,NETIDHATHRI:

The suspense on new PCC President for Telangana state has still being in double knot position due to the attitude of party leaders. Immediately after conclusion of Parliamentary elections the plague began in the party on filling the PCC President Post. It is not clear if Congress High Command will select the name and send it in sealed cover or let the state leadership to decide the suitable leader for this post. Till twenty years back when Congress was remain in power, continue to dictate every state politics. The National leadership used to play with the political career of state leadership. This continued to happen because in those days Congress only remained as strong National Party. BJP was in growing stage and not in a position to give stiff resistance to Congress. This was the main reason for Congress to play its political tricks and time to time involvement in the internal matters of state unites of the party. In those days no state leader knows who will become either Chief Minister or Party State President! It was the time of sealed cover politics. Kesewarao and M. Satyanarayana like leaders became PCC chiefs in that way only. Everybody's astonishment M.Satyanarayana Rao entered in to Hyderabad with an appointment letter in sealed cover as PCC President. Till then nobody in United Andhra Pradesh had information regarding, who will become the PCC President? That was the situation prevailed in those days. Now this situation totally changed. BJP became very strong and snatch the power in centre from Congress through elections. With the advent of BJP, grand old party gradually lost its fame and those leaders who remain powerful in one or two states are not heeding the instructions of High Command. Now Central leadership compelled to heed the advice of such strong leaders who left over in small number. In those days Congress High Command itself used to encourage two groups in the state politics. For example when Y.S. Rajasekhar Reddy became the Chief Minister of united Andhra Pradesh, party High Command appointed D.Srinivas as PCC chief, who was strong opponent of YSR. When two groups prevail in state, it will become very easy for High Command to play its own politics to keep its strong position intact. Now in Telangana Revanth Reddy caused to bring Congress into power and remain a strong leader. For this reason other 'old' stalwarts in the party remain calm and waiting for a chance. At present Revanth Reddy keep with him two posts i.e, Chief Minister and Party President. Now the time came to entrust the responsibilities of party President Post to some other leader.

Reventh Reddy now wants to concentrate on administration. At the same time it requires to make party more strengthen in the state. Now people have high hopes on newly elected Congress Government. At the same time the schedule for local body elections will be in the month of June. In order to surmount those coming elections, it requires party shall be in a strong position. For this purpose from now onwards party leadership has to concentrate on strengthening the party at gross root level. Being Chief Minister of the state it will become very difficult for Reventh Reddy to concentrate both on administration as well as on strengthen the party. PCC President and Chief Minister Posts are equally important to keep the party and government in strong position. In these circumstances, the general opinion is that if PCC President post is given to a person who recommended by Chief Minister will facilitate the smooth movement of the party in the state. Now Revanth Reddy treat Sitakka like his own sister. She also has been continuing as minister in the Cabinet of CM Revanth Reddy. If party High Command select her name as per the wish of Revanth it will become very easy for smooth running of party in the state. At the same time there will be no problem even if she remain in two posts. Nobody will question it. In previous occasion Botsa Satyanarayana maintained two posts like PCC president and minister in the Cabinet. If party is not interested to select her, then Addanki Dayakar is there who is also very much favour to Revanth Reddy. In recent time when Revant Reddy conducted road show in Suryapet, there was demand from the people for suitable post for Addanki Dayaker. On this occasion Revanth Reddy assured them, that 'Addanki' is suitable leader to take a post that next to him. As per his assurance now only PCC president post is available. No other chance is there. Till now Addanki denied of any suitable post in the party. He lost number of opportunities slip away with hair breadth gap. Now there is also a serious discussion among the party leaders about the injustice caused to 'Madigas' in these Parliament elections.

There are allegations that 'Malas' are being given prominence in the party. If party leaders express this opinion, this opportunity may turn against Addanki.

At this juncture it is learnt that old stalwart Hanumantha Rao also remains in fray. During Parliament Elections he expressed his willingness to contest from Khammam seat. In previous he worked as PCC President for two times. This experience may be added for his candidature. He also has good name for his familiarity in the party. At the same time he is most loyal to Gandhi's family. This is utmost important qualification for him. Number of leaders left the party when it was in difficulty but Hanumanth Rao remained in Congress and has been showing utmost loyalty with party high command. He also left all leaders in their astonishment by announcing that he was in the fray of PCC President against Revanth Reddy. Only disadvantage for him is age. How far his old age permits him to take such huge responsibility remains a question. Being working president of the party Jaggareddy also has an eye on this PCC president post. The most disadvantage factor for him is, he and Revanth belong to same community. If PCC President post is given to him, BCs in the party may get revolt against such decision. The name Madhuyashki Goud also is also in forefront. He had great role in Separate State movement and has the history of staunch fighting against BRS party. Not only that, he is very much close to Rahul Gandhi. At the begining Madhuyashki remained in close with Revant Reddy but later distanced away from him.

At this prevailing situation, party has no other way except accepting the candidate recommended by CM Revanth Reddy. Then either Sitakka or Addanki will have more chances. Here one thing shall be kept in mind. Post is one and more leaders are in fray! When Revanth Reddy contested for PCC President Post, other leaders questioned his candidature. Under his leadership Congress came into power is only the reason the other leaders to remain in silence. Jagga Reddy lost the Sangareddy seat. That is why he is not able to show power. If he got elected from that seat contested, his wave might have been different in the party. Let us see what will happen in the party.

# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం


TELUGU DAILY

Tuesday 21-5-2024 Pages :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 43 Rs 6.00








# How For Reliable To Tax The Poor?

## •This act only support the exploiters
## •Laying tax will become hobble to poor



**Chief Editor**
**Katta Raghavendra Rao**
9063524196, 9908658888

- **Wealth will be concentrated on few rich people**
- **Government attitude is in favour of wicked business men**
- **There shows no mercy on poor while collecting the taxes**
- **If farmer become default his house hold items are confiscated**
- **Officials resort to appease the default business people**
- **Government gets ready to offer some subsidies to them**
- **If they pay party fund, nobody will ask for repayment**
- **Nobody interested to collect the dues from defaulters in mining**
- **Every ruler follows the same principle that against the poor**

HYDERBAD,NETIDHATHRI:

Taxing the poor and middle class is only the way remains to mitigate the difficulties of poor people? No leader is ready to explain the motto behind this logic. No party will heed the advices of economists. At present the State Government is looking at the possibilities for waiver of farmer loans. The idea of relieving the farmers from loans can be said as reliable one. Before putting steps forward the government didn't calculated the pros and corns behind this move. No studies had been carried out on the burden to be faced by the Government. If the rulers conduct review meetings and ask advice from the officials only reply they can get is, raising the taxes on middle class and poor people. The government primary responsibility is to accumulate sufficient funds to implement the assured welfare schemes. For this purpose imposing taxes is nothing but transferring the burden of assurance given by the party again on poor which is not at all suggestible. Now the state government is thinking in this way, to implement the waiver of farmer loans. Wealth creation is required for any state or country for its growth and development. Now new government in the state decided to raise the land registration rates with the motto of raising the income. At the same time it is forgetting the fact that the poor people in villages are not being in a position to purchase even 100 yards of land for their house construction purpose. In these circumstances how far it is reliable for the government to move steps forward in this direction. The value of fixed properties shall be raised. Then only the wealth creation is possible but at the same time the rulers shall kept in mind the situation of poor people. The amount received by selling some acres of land in villages is not sufficient enough to get some yards of land suitable for construction of a house in cities. The one acre land cost crossed Rs. hundred crores in the city is not a good sign of development. This is nothing but exploitation, which leads to regression. The rising of prises remain as index to be shown to others as a sign of development. This leads to inflation and cause for concentration of wealth in the hands of some people. This also causes to raise the inequalities in the society which is not a good sign for progress of the society. So rulers must always concentrate on long term plans to benefit the people. The decisions taken with short sight will cause difficulties for the society. The rising of registration fee is nothing but a decision that has adverse affect on the society. The poor people only have to face the consequences of this decision. There are so many business people who took loans from the banks and finally escaping by not paying their dues. Either government or banks are not in a position to take action against such culprits but always ready to put unnecessary burden on innocent poor people.

Those business personalities, who fled away to other countries, remain defaulters for their repayment of loans to banks has been leading happy and luxurious lives at where they are staying. During Covid-19 Government waived off Rs.16lakh crore loans for such business people. The farmers' situation is quite different. No bank will give loan without getting the permission from the government. Even if a bank issue loan, the officials subject the farmer to serious mental agony till they repay their loan. Sometimes bank officials don't hesitate to confiscate the properties of poor farmers, which caused to leave them on roads. Recently in Telangana some banks issued notices to farmers. Farmers informed the bankers about the waiver of loans by the government, but the bankers were not heed their words and continued their action. Today we are looking at Municipal officials confiscating the property of poor people for delay in payment of taxes. All these incidents show the indifferent attitude of government against the business people who remain defaulters in repaying their loans but resort to strict punishments on poor people. There are crores of rupees remain as tax dues from mining companies. Why the government is unable to collect such huge tax dues from these mining company owners? Hectic mining activities are going on in Khammam, Warangal and Karimnagar districts. Even though these mining business people are earning thousands of crores, they are reluctant to pay their tax dues to government because most of them are either in politics or remain as supporters of any political party. Nobody will object them from doing business, but it requires for them to pay the tax dues to the government. Instead they are changing parties timely for their own benefit. Such business people won't pay their tax dues and rulers also reluctant to look at them. At the same time corruption practices also raised to abnormal level in Gover nment officials, especially in Registration department.

There is nothing to say about the prevailing high corruption in Revenue department. Just by transferring such official's is nothing but an effort to erase the black spot of corruption. The properties of higher officials in various departments have grown hundred times. What will happen just by cutting the increments of such officials? It remains you in fell in astonishment just by looking at their huge properties acquired with corrupt practices. HMDA official Balakrishna successfully accumulated hundreds of crore worth of properties remain the best example for the prevailing corruption in government departments. Here the fault lies in the rulers. They can't touch the business personalities, government officials and even they are unable to raise finger against corrupt officials in medical and health department. These officials are playing with lives of poor. In the name of protecting the lives of people number of hospitals exploiting the common people. There is no control of Government over them. In such circumstances cutting the increments and making transfers like punishments are won't enough. Just collect the taxes from those rich people who are not paying their dues to Government. It is enough and there will be no need arises to impose taxes on poor people. In the name of welfare schemes, government resort to sell out the Government lands is not the solution. How many days can the government sustain with such activities? In the name of welfare if continue to distribute the lands like this will leads to bankrupt of the government. In the name of loan waiver, resorting to raise the taxes on common people is never acceptable to anybody. This will lead to raise the negativity against the government among people. In the name of satisfying the famers it is not good on the part of the government to raise the taxes. Opposition parties are always tries to question the government. Any political party think twice before giving such burden caused assurances to people. Average Telangana citizen now doesn't like the decision of the government to raise taxes those put heavy burden on them.

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్




మంగళవారం 21-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 43 రూ॥ 6.00


# బెంగళూరు శివారులో రేవ్ పార్టీ

- మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు గుర్తింపు
- పార్టీలో పాల్గొన్న ప్రముఖులు, టీవి,సినీ నటులు
- వందమందికి పైగా అరెస్ట్..పలు ఖరీదైన కార్లు స్వాధీనం
- మంత్రి కాకాణి గోవర్ధన్ స్టిక్కర్ లభ్యం
- రేవ్ పార్టీలో పాల్గొనలేదని నటి హేమ వివరణ

**బెంగళూరు,నేటిధాత్రి:**

బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో పలువురు తెలుగు టీవీ నటీనటులు, మోడళ్లు పట్టుబడ్డారు. ఓ వ్యాపారవేత్తకు చెందిన ఫామ్ హౌస్‌లో బర్త్ డే పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడి చేశారు. దాదాపు 100 మందికి పైగా పార్టీకి హాజరయ్యారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే పార్టీకి వచ్చిన ఓ కారులో ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సంబంధించిన స్టిక్కర్ దొరికింది. పార్టీలో పలు రకాల డ్రగ్స్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. 17 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫామ్ హౌస్ పరిసరాల్లో జాగ్వార్, బెంజ్ సహా ఖరీదైన 15 ఖరీదైన కార్లను జప్తు చేశారు. ఐదుగురిని అరెస్టు చేసిన ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ రేవ్ పార్టీలో లిక్కర్ తో పాటుగా పెద్ద ఎత్తున డ్రగ్స్ కూడా లభ్యం అయ్యాయి. జీఆర్ ఫామ్‌హౌస్ అనేది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తికి చెందినది తేల్చారు. ఈ పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. టీవీ నటులు సహా, మోడల్స్, పలువురు వ్యాపార, రాజకీయ వారసులు కూడా రేవ్ పార్టీలో పాల్గొన్నట్లుగా చెబుతున్నారు. సీసీబీ సోదాల్లో ఎండీఎంఏ సహా పలు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. జాగ్వార్ లాంటి ఖరీదైన కార్లతో పాటు మొత్తం ఐదుగురిని సీసీబీ అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలుగు సినీనటి హేమ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆమె ప్రత్యేక వీడియో విడుదల చేశారు. 'నేను ఎక్కడకు వెళ్లలేదు. హైదరాబాద్‌లోనే ఉన్నాను. ఇక్కడ ఫామ్‌హౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నాను. నాపై వస్తోన్న వార్తలను నమ్మకండి. అవి ఫేక్ న్యూస్.



అక్కడ ఎవరు ఉన్నారో నాకు తెలియదు. దయచేసి మీడియాలో నాపై వచ్చే వార్తలను నమ్మకండి' అని విజ్ఞప్తి చేశారు.



7లో

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

- అధ్యక్షుడితో పాటు విదేశాంగ మంత్రి కూడా మృతి
- హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినట్లు ధృవీకరణ
- అజర్‌బైజాన్ లో ప్రతికూల వాతావారణంతో కూలిన ఛాపర్
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి.. ఇరాన్ ప్రజలకు సానుభూతి




## ఇరాన్ తదుపరి అధ్యక్షుడిపై చర్చ

ఖొమేనీ ఆశిస్సులు ఉంటే ఉపాధ్యక్షుడికి ఛాన్స్

**టెహ్రాన్,నేటిధాత్రి:**

హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం

7లో



## కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

జూన్ 3 వరకు పొడిగించిన ప్రత్యేక కోర్టు

7లో

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3 వరకు కోర్టు పొడిగించింది. సోమవారంతో కస్టడీ ముగిసింది. దీంతో ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ

## జూన్ 8న చేపప్రసాదం పంపిణీ

వెల్లడించిన బత్తిన కుటుంబ సభ్యులు



**హైదరాబాద్,నేటిధాత్రి:**

మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది.. బత్తిని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం అందిస్తున్నారు. ఈ ఏడాదికూడా చేప ప్రసాదం పంపిణీకి బత్తిని ఫ్యామిలీ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలను వారు మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది మృగశిర కార్తె జూన్ 8న శనివారం ఉదయం పదకొండు గంటలకు ప్రవేశిస్తుంది. జూన్ 8 ఉదయం పదకొండు గంటల నుంచి జూన్ 9వ తేదీ ఉదయం పదకొండు గంటల వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ జరుగుతుందని తెలిపారు. చేప ప్రసాదం పూర్తిగా ఉచితంగా భక్తులకు అందిస్తామని అన్నారు. వివిధ ఫౌండేషన్ల సహకారంతో.. మెడికల్ సర్వీస్, భోజన సౌకర్యం, మంచి నీటి సరఫరా 24 గంటల పాటు ఉచితంగా భక్తులకు ఇస్తామని చెప్పారు. ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు చేప మందు ప్రసాదాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీకి గత ప్రభు త్వాలు అన్ని ఏర్పాట్లు చేసిన విధంగానే.. ఈ ప్రభుత్వాన్నిసైతం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# బీఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం



- ప్రైవేట్ రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం
- అబద్ధాల ప్రచారంతో కాంగ్రెస్ గద్దెనెక్కింది
- ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మాప విమర్శలు
- గ్రాడ్యుయేట్లు ఈ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ విమర్శలు



**భద్రాద్రి కొత్తగూడెం,నేటిధాత్రి:**

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం. అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఇచ్చిన ఉద్యోగాల విషయంలో సరిగా ప్రచారం చేసుకోలేక పోయామని అన్నారు. అలాగే అబద్దాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని అక్కసు వెళ్లగక్కారు. పట్టభద్ర ఎమ్మెల్సే ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కెటిఆర్ ప్రచారం చేశారు. ఇత్తందు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఐదారు నెలల కిందట కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టి, మొత్తానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చింది. అధికారం కోల్పోయినందుకు

7లో



## ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- తొలిదశలో అత్యంత పేదలకు అవకాశం
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు
- అన్యాయంగా కార్డు ఉన్నవారు సరెండర్ చేయాలి
- ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం,నేటిధాత్రి:**

తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. అయితే అక్రమంగా కార్డులు ఉన్నవారు, అర్హత లేకున్నా పొందిన వారు స్వచ్ఛందంగా కార్డులు వాపస్ చేయాలన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి, పోలేపల్లి లో నిర్వహించిన

7లో

# కాంగ్రెస్‌వి జూటా హామీలు



- బడి పంతుళ్లపై లాఠీలు.. బడుగు జీవులకు జూటా హామీలు..
- ఇదీ రేవంత్ పాలన అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు

**నల్లగొండ,నేటిధాత్రి:**

బడి పంతుళ్లపై లాఠీలు.. బడుగు జీవులకు జూటా హామీలు.. ఇదీ రేవంత్ పాలన అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దేవరకొండలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వంద రోజుల హామీ అమలు కాలేదు.. విద్యార్థి భరోసా కార్డు రాలేదు.. స్కూటీ, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.. నిరుద్యోగ భృతి అమలు పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులెత్తేశారు అని హరీశ్‌రావు తెలిపారు. ఎన్నికల ముందు ప్రియాంక, రాహుల్, రేవంత్ ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారు..


7లో

## కిర్గిజ్‌స్థాన్‌లోని విద్యార్థులను రప్పించండి

ఎక్స్ వేదికగా హరీష్ రావు వినతి



7లో



**హైదరాబాద్,నేటిధాత్రి:**

కిర్గిజ్‌స్థాన్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కోరారు. అక్కడి వారిని

## ఫెడెక్స్ పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మొద్దు..

ప్రజలకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సూచన



**హైదరాబాద్,నేటిధాత్రి:**

ఇటీవల ఫెడెక్స్ కొరియర్ పేరుతో చాలా మందికి కాల్స్ వస్తున్నాయి. ఆధార్ నెంబర్‌తో పార్సిల్ వచ్చిందని.. అందులో

7లో



## తెలుగు రాష్ట్రాల్లో మరో రెండురోజులు వానలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**


ఏపీ, తెలంగాణలో రాగల మూడురోజుల్లో తేలికపాటి నుంచి మోసర్తు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ విభాగం తెలిపింది. ఆదివారం దక్షిణ ఇంటీరియర్

7లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
21-05-2024 మంగళవారం

# ఓయూలో ప్రారంభమైన స్విమ్మింగ్ పూల్

ఓయూ క్యాంపస్, నేటిధాత్రి :
ఉస్మానియా యూనివర్సిటీలో ప్రతి వేసవిలో నడిపించే స్విమ్మింగ్‌పూల్‌ను ఓయూ అధికారులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కరోనా అనంతర పరిస్థితుల్లో మూడేళ్ల పాటు విరామం ఇచ్చినట్లు చెప్పారు. గతేడాది స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించినప్పటికీ, ఈ ఏడాది ప్రారంభంలో జాప్యం జరిగిందని చెప్పారు. ఈ పూల్‌లో విపరీతమైన రద్దీ ఉంటుందని, అందుకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. స్విమ్మింగ్ పూల్‌కు వచ్చేందుకు ఆసక్తి ఉన్న వారు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్



ప్రొఫెసర్ రాజేశ్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనతతో బాధపడుతున్న పరిమల్ల వాసికి రక్తం అందజేత

## ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి జిల్లా, నేటిధాత్రి :
కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పరిమల్ల గ్రామానికి చెందిన రాములు పట్టణంలోని వేద గ్యాస్ట్రో వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతూ ఉండడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్ సహకారంతో అడ్లూరు గ్రామానికి చెందిన భార్గవ్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి కేబీఎస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత భార్గవ్ కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. వేసవికాలం కావడం వలన రక్త నిల్వలు లేకపోవడంతో పేషెంట్లు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని రక్తదానానికి యువకులు ముందుకు రావాలని అన్నారు.




# గోపులాపూర్ హత్య కేసులో నిందితులు అరెస్ట్..!

డెస్క్, నేటిధాత్రి :
ఈ నెల 16న అర్ధరాత్రి 11.30 గంటలకు గోపులాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్ మరియు జగిత్యాలకు చెందిన అతని స్నేహితులు జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం, మనోజ్, చింతల శేషు మరియు చొప్పరి అజయ్ అనే ఆరుగురు అదే గ్రామానికి చెందిన దీటి శ్రీనివాస్ మరియు అతని బాబాయ్ కొడుకు దీటి మహేష్ లను ఇంటి కొనుగోలు విషయంలో పాత గొడవలు మనసులో పెట్టుకొని ఇనుప పైపులు మరియు కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేయగా శ్రీనివాస్ అక్కడే చనిపోయాడు, తీవ్రంగా గాయపడిన మహేష్ ను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. దీనిపై బుగ్గారం పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ అక్క అటికేటి మమత ఫిర్యాదు మేరకు బుగ్గారం ఎఐ ఎం.శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేయడం జరిగింది.
కేసు దర్యాప్తు లో భాగంగా వివరాలు ఇలా ఉన్నాయి.. గోపులాపూర్ గ్రామంలో దీటి తార మరియు ఆమె కుమారుడు శ్రీనివాస్ లు 2018 సంవత్సరంలో తార తన బంధువు నాగుల అంజయ్య మరియు అతని కుమారుడు రాజేష్ వద్ద ఇప్పుడు వాళ్లు ఉంటున్న ఇంటిని కొన్నారు. కానీ ఇదే ఇంటిని 2017 సంవత్సరంలో అంజయ్య తమకు అమ్మాడని తార ఇంటి పక్కనే ఉన్నటువంటి బుర్ర లక్ష్మి, ఆమె కొడుకులు నాగరాజు మరియు నవీన్ లు కోర్టును ఆశ్రయించడం జరిగింది. 2023 లో కోర్టు ఆ సివిల్ కేసును కొట్టివేసింది. అప్పటినుండి ఆ రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉన్నాయి.
ఈ నెల 12న జగిత్యాల లో ఉంటున్న బుర్ర లక్ష్మి, నాగరాజు, వెంకటమ్మ, పూజ మరియు నవీన్ లు ఎల్లమ్మ పట్నాల గురించి గోపులాపూర్ గ్రామంలోని తమ ఇంటికి వచ్చి ఉంటున్నారు. ఈ నెల 16న రాత్రి వారి ఇంటి పక్కన ఉన్న దీటి తార, కొడుకు శ్రీనివాస్ మరియు దీటి మహేష్ లు దారిలో మంచం వేసుకొని తమకు అడ్డంగా పెట్టారని గొడవ జరిగింది. అట్టి గొడవ అనంతరం బుర్ర నవీన్ తమ ఇంటి పక్కన ఉన్న దీటి శ్రీనివాస్ మరియు అతనికి సహకరిస్తున్న



దేటి మహేష్ లను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని అదే రోజు రాత్రి తమ స్నేహితులైన జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం ఏ మనోజ్, చింతల శేషు మరియు చొప్పరి అజయ్ లను జగిత్యాల నుండి పిలిపించుకొని వారికి తమ గొడవ విషయం చెప్పి ఎలాగైనా శ్రీనివాసును, మహేష్ ను చంపాలని ఉద్దేశంతో వారు ఇంటి వద్ద ఉన్నది చూసి పై వారందరూ ఆ ఇంటికి వెళ్లి ఇనుప రాడ్లు కర్రలతో దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి చుట్టుపక్కల వారు రాగా అక్కడి నుండి తమ వాహనాల్లో పారిపోయారు.
దీటి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా, మహేష్ వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈరోజు బుగ్గారం క్రాస్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా పై నిందితులు తమ వాహనాలలో వెళుతుండగా పట్టుకొని వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఇనుప పైపులు, కర్రలు, ఒక కారు,మోటార్ సైకిళ్లు (2) మరియు సెల్ ఫోన్స్ (7) స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి గొడవకు కారణమైన బుర్ర లక్ష్మి, నాగరాజు, వెంకటమ్మ మరియు పూజ లపై కూడా చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయి.

# గురుకుల పాఠశాల సమీపంలో చెలరేగిన మంటలు

## స్పందించి వెంటనే మంటలు అర్పిన ఫైర్ సిబ్బంది...

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో నీలగిరి చెట్లల్లో అకస్మాత్తుగా మంటలు చలరేగాయి. అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం అందించారు. స్పందించిన అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో పాటు వచ్చి మంటలు ఆర్పారు. స్థానికులు తెలిపిన ప్రకారం.... సింగరేణి పార్క్ వైపు నుండి మొదటగా మంటలు చెలరేగాయని,క్రమ క్రమంగా గురుకుల పాఠశాల వైపుకు రావడంతో భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి తెలియచేయడం జరిగిందని అన్నారు. ఎండ తీవ్రతకు మంటలు చేలరేగాయా లేదా ఎవరైనా ఆకతా యిలు అగ్ని అంటించడం జరిగిందో తెలియడం లేదని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది దేవేందర్, భీమయ్య, రవీందర్ ,నరేష్ లు మంటలను చాకచక్యంగా ఆర్పారు. ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చూశారు.



# కిరీటి ఆత్మహత్యను న్యాయబద్ధంగా విచారణ జరిపించాలి

జైపూర్, నేటిధాత్రి:
దేశంలోనే అగ్రస్థానంలో దూసుకుపోతూ తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నటువంటి జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న బూరుగడ్డ కిరీటి (37)ఇటీవల తను నివసిస్తున్న క్వార్టర్స్ లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సోమవారం రోజున హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ స్పందిస్తూ ఇంజనీర్ కిరీటి విధి నిర్వహణలో సమర్థవంతంగా చురుగ్గా పనిచేసుకుంటూ, తోటి ఉద్యోగులతో, క్రింది స్థాయి ఉద్యోగులతో సహా చాలా స్నేహపూర్వకంగా ఉంటూ సౌమ్యంగా తన పని తను చేసుకుంటూ వెళ్లే ఒక మంచి వ్యక్తి అని, అలాంటి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడుతూ సూసైడ్ నోట్ రాసి అందులో తన చావుకు కారణమైనటువంటి అధికారుల పేర్లను కూడా తెలియజేసి ఈ లోకాన్ని విడిచి పెట్టడం జరిగిందని, ఎంత ఒత్తిడికి లోనైతే ఎన్ని వేధింపులకు గురైతే అతడు ఇంత ఘోరమైన నిర్ణయాన్ని తీసుకుని ఉంటాడు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని తెలియజేశారు. ఎన్నో ఏళ్ల క్రితం లెక్కలోకి రాని సామాగ్రి గురించి విచారణ పేరుతో అప్పటికి ఇంకా ఉద్యోగం లోకి రాని వ్యక్తులను ఒత్తిడికి గురిచేసి వేధింపులకు గురిచేసి అన్యాయంగా వారి చావుకు కారణం అవడం ఎంతవరకు న్యాయమని, అంచలంచెలుగా ఉండే సింగరేణి సంస్థ అధికారిక వ్యవస్థలో ఒక అధికారి ఏదైనా తప్పు చేసిన పొరపాటు చేసిన



దానికి సంబంధిత పై అధికారి దాన్ని గుర్తించి సరిదిద్దాల్సిన బాధ్యత ఉంటుంది.కానీ విజిలెన్స్ అధికారుల చేత ఒక డివైఎస్ఈ స్థాయి అధికారిని బాధ్యునిగా చూపించి ఒత్తిడి గురిచేసి వేధించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. తక్షణమే ఔట్సోర్సింగ్ అధికారులను తీసివేసి సింగరేణి కంపెనీ అధికారులని ఈడీ లాగా నియమించాలని సూచించారు. సంచలనం అయినటువంటి ఈ సంఘటన జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ గాని సింగరేణి ఉన్నత అధికారులు కానీ బాధ్యత కుటుంబాన్ని కనీసం పరామర్శించిక పోవడం చాలా విచారకరమని అసహనం వ్యక్తం చేశారు. కిరీటి ఆత్మహత్య కేసుని లోతుగా, క్షుణ్ణంగా, పారదర్శకంగా, న్యాయబద్ధంగా విచారణ చేపట్టి ఈ ఆత్మహత్యకి కారణమైన వారిని చట్టపరంగా శిక్షించాలని, అలాగే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని హెచ్ఎంఎస్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపెల్లి కృష్ణ, ప్రసాద్ ,అనిల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ విక్రమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి ,కార్యదర్శి సాయి, కృష్ణారెడ్డి, రమేష్, చిప్పకుర్తి సంపత్, గోగు మణికుమార్ మరియు ఎస్ టిపిపి నాయకులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి చేప

▶▶రైతు వద్ద రూ.5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన కమలాపూర్ తహశీల్దార్ మాధవి,ధరణి ఆపరేటర్ రాకేష్.

▶▶తహశీల్దార్ మాధవి పై పలు అవినీతి ఆరోపణలు.




నేటిధాత్రి, కమలాపూర్ (హన్మకొండ) :
తండ్రి ద్వారా సంక్రమించిన వ్యవసాయ భూమిని కుమారుడికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ కు చేసేందుకు గాను లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన కమలాపూర్ తహశీల్దార్ మాధవి,ధరణి ఆపరేటర్ రాకేష్.ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ మండలం కన్నూర్ గ్రామానికి చెందిన కసబోజుల గోపాల్ తన తండ్రి కసబోజుల రాజయ్య పేరిట గల 3 ఎకరాల 2 గుంటల భూమిని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ ద్వారా తన పేరిట మార్చుకునేందుకు ఈనెల 9న మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. తెల్లవారి పదో తారీకు రిజిస్ట్రేషన్ కోసము స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి బాధితుడు తన కుటుంబ సభ్యులతో పాటు వెళ్లడం జరిగింది.తాసిల్దార్ మాధవిని సంప్రదించగా పట్టించుకోకపోవడంతో తిరిగి కుటుంబ సభ్యులందరూ ఇంటికి వెళ్లారు. మరోసారి ఈనెల 18న రిజిస్ట్రేషన్ గురించి తహసిల్దారును బాధితులు కలవడం జరిగింది. 6000 రూపాయలు తనకు లంచంగా ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తానని తాసిల్దార్



మరోసారి తిప్పి పంపడం జరిగింది. తహసిల్దార్ కు లంచం ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు హన్మకొండ లో గల ఏసీబీ కార్యాలయంలో అధికారులకు తన గోడు వెళ్ల బోసుకోవడం జరిగి ది. అవినీతి నిరోధక శాఖ అధికారుల సూచనల మేరకు మరోసారి సోమవారం రిజిస్ట్రేషన్ కోసం బాధితుడు తాసిల్దార్ కార్యాలయానికి రావడం జరిగింది. 6 వేలకు బదులుగా ఐదు వేల రూపాయల లంచంగా తీసుకునేందుకు తాసిల్దార్ ఒప్పుకోవడంతో లంచం రూపాయలు ఐదు వేలు ధరణి ఆపరేటర్ రాకేష్ ఇస్తుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగింది. దీనిలో రూ.4000 రూపాయలు తాసిల్దార్ మాధవికి కాగా రూ.1000 ఆపరేటర్ కు ఇచ్చే ఒప్పందంగా బాధితుడు తెలిపాడు. డబ్బులు తీసుకుంటూ ఏసీబి అధికారులకు పట్టుబడిన ఆపరేటర్ రాకేష్ ఇచ్చిన వాంగ్మూల మేరకు తాసిల్దార్ మాధవిని,ఆపరేటర్ రాకేష్ ను ఏసీబీఅధికారులు అదుపులోకి తీసుకున్నారు.వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు డిఎస్పి తెలిపారు.ఇలా ఉండగా తహసిల్దార్ పై గతంలో పలు అవినీతి ఆరోపణలు వచ్చినట్లు వాటి అన్నిటిపై కూడా విచారణ జరిపనున్నట్లు అధికారులు తెలిపారు.

# భక్త ఆంజనేయ ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా బొలిశెట్టి నరేష్




గొల్లపల్లి, నేటిధాత్రి :
భక్త ఆంజనేయ ఆలయ కమిటీ దమ్మన్నపేట జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఆత్మకూరు,దమ్మన్నపేట గ్రామంలో పెద్ద జయంతి జాతర ఉన్నందున శాశ్వత గౌరవ అధ్యక్షులు మిల్కూరి చంద్రయ్య అధ్యక్షతనలో, నూతనంగా ఆలయ కమిటీ వేయడం జరిగింది.ఆలయ కమిటీ చైర్మన్ బొలిశెట్టి నరేష్,వైస్ చైర్మన్ గుండస్వామి రేగుంట బాపయ్య,ప్రధాన కార్యదర్శి కురుమల్ల రాజయ్య,కోశాధికారి రాజు రాజేందర్,సహాయ కార్యదర్శి మిట్ట కిష్టయ్య,సహాయ కార్యదర్శి కురుమల్ల శంకరయ్య,కార్యవర్గ సభ్యులు,గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో చుడీదార్ గ్యాంగ్ కలకలం

హైదరాబాద్, నేటిధాత్రి :
హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లో చెడ్డీ గ్యాంగ్ దొంగతనాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టైట్ నిక్కర్లు, బనియన్లు మాత్రమే ధరించి చోరీలకు పాల్పడడం ఈ ముఠా ప్రత్యేకత. ఇప్పుడు చెడ్డీ గ్యాంగ్ తరహాలోనే చుడీదార్ గ్యాంగ్ కలకలం సృష్టిస్తుంది. ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి జెక్ కాలనీలోని ఆకృతి ఆర్కేడ్ అపార్ట్‌మెంట్‌లో దుండగులు చుడీదార్ వేసుకొని దొంగతనానికి పాల్పడ్డారు. వెంకటేశ్వర్ రావు అనే వ్యక్తి ఇంట్లో 4 తులాల బంగారం, రూ. లక్ష నగదు, ల్యాప్ టాప్ ను చుడీదార్ వేసుకున్న గ్యాంగ్ దొంగతనం చేసింది. ఇద్దరు దుండగులు చుడీదార్ ధరించి దొంగతనానికి పాల్పడ్డారు. దీనికి సంబంధించిన దృశ్యాలు అపార్ట్ మెంట్ సీసీ టీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

# జూన్ 8 నుంచి చేప మందు పంపిణీ

డెస్క్, నేటిధాత్రి :
మృగశిర కార్తె సందర్భంగా జూన్ 8న చేప మందు పంపిణీ చేయనున్నట్లు బత్తిని కుంటుంబం ప్రకటించింది. జూన్ 8వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 9వ తేదీ ఉదయం 11 గంటల వరకు హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉచితంగా ప్రసాదం అందిస్తామన్నారు. చేప ప్రసాదానికి వచ్చే వారికోసం వివిధ ఫౌండేషన్ల సహకారంతో 24 గంటల పాటు మెడికల్ సర్వీసు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రసాదం స్వీకరించడానికి ముందు రెండు గంటలు, తర్వాత గంట సేపు ఎలాంటి ఆహారం, నీళ్లు తీసుకోరాదని సూచించారు. కాగా, 170 ఏళ్ల చరిత్ర గల ఈ చేప మందు తీసుకుంటే శ్వాస



సమస్యలు, ఉబ్బస (ఆస్తమా) వ్యాధి తగ్గుతుందని ప్రజల నమ్మకం. అందుకే ఈ ప్రసాదం ఎప్పుడెప్పుడు ఇస్తారా అని ఎదురు చూసే వాళ్ల సంఖ్య వేలల్లో ఉంటుంది.

# శ్యామల చెరువును మింగడానికి ప్రయత్నిస్తున్నారు

▶▶ప్రభుత్వం మారినా మారని నాయకుల తీరు ▶▶గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న నాయకులే

▶▶ఇప్పుడు అధికార పార్టీలోకి వచ్చి మళ్ళీ అధికారపార్టీ వాళ్లను కలుపుకొని కబ్జాకు ప్రయత్నం

హసన్ పర్తి / నేటిధాత్రి :
హసన్ పర్తి మండలం,55వ డివిజన్ భీమారం గ్రామంలోని శ్యామల చెరువును కబ్జా చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు.!కబ్జాదారుల్లో గతంలో బిఆర్ఎస్ లో ఉండి ఈ మధ్య కాలంలో అధికార పార్టీలో చేరిన నాయకులే ఉన్నారు. అధికార పార్టీలో ఉంటే తాము గతంలో చేసిన కబ్జా భూమిని కాపాడడం కొరకే అధికార పార్టీలోకి చేరినట్టు వారి నడవడిక చూస్తే అర్థం అవుతుంది. వీరు చేస్తున్న కబ్జాలు దళితులను టార్గెట్ చేసుకుని వారికి ఉండవలసిన సర్వే నెంబర్ భూమిని ఆధారముగా చెరువు శిఖము భూమి చూపించి, చెరువులో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుంటూ ఎస్ సి లకు ఎంతో కొంత ముట్టచెప్పి కబ్జాదార్లు పెద్ద మొత్తము దండుకుంటున్నారు. అధికారం మా చేతిలో ఉన్నది కాబట్టి మమల్ని గ్రామములో ఉన్న ప్రజలు కానీ, అధికారులు కానీ మమల్ని ఏమిచేయలేరనే ఉద్దేశముతో చెరువు లో ఉండవలసిన భూమి సర్వే నెం.642 లో 63 ఎకరాల భూమిలో



33 ఎకరాలు కబ్జా కాగా, ఇప్పటికి 30 ఎకరాల భూమి మిగిలింది. మిగిలిన భూమిని సైతం కొంతమంది భూ కబ్జా దళారులు కావాలని కొంతమంది అమాయకులకు ఎర వేసి వారితో భూమి తమదే అని రిజిస్ట్రేషన్ ఆశ చూపించి కబ్జాదారులు తిమింగలములా మింగుతూ డబ్బులు దండుకున్నారని గ్రామస్తులు వారిని అసహించుకుంటున్నారు. గ్రామస్తుల పిర్యాదు మేరకు మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు శ్యామల చెరువు కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించారు. శ్యామల చెరువు కబ్జాకు గురైన స్థలాన్ని పూర్తిగా కాపాడాలని భీమారం గ్రామస్తులు కోరుతున్నారు. చెరువు స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల కుమార్,చింత లక్ష్మన్,బూర శరత్,నాతి సమ్మయ్య,బూర రాంరాజ్,బూర రామకృష్ణ (కిట్టు),సంగాల నాగరాజు,బేతల్లి యాకయ్య, ఉప్పు ప్రభాకర్,గడ్డం భగత్,చల్ల సంతోష్,నాతి రమేష్,వల్లాల శ్రీధర్,పప్పుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఒక న్యాయము.. నాయకులకు మరో న్యాయమా

▶▶నాయకులకు సంబంధించిన తడిసిన వడ్లు తూకం వేయడం?

▶▶వరి కోసిన రెండు రోజుల్లోనే లారీలల్లో ఎక్కించడమా?

▶▶మామూలు రైతుల గోడు అధికారులకు పట్టదా?

నిజాంపేట్, నేటిధాత్రి :
నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రైతులు గత 20 నుండి 25 రోజులుగా వరి కోతలు కోసి ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పలు చేసి తూకం కంట చేయమని నిర్వాహకులను అడగగా సీరియల్ రావాలి వచ్చినప్పుడే కాంట పెడతాము అని రైతులను సెంటర్ల చుట్టూ రోజుల తరబడి తిప్పుతున్నారు. అకాల వర్షానికి ఎండిన వడ్లు తడిసి ఒకపక్క మొలకలు రావడం జరుగుతుంది. అయినా రైతులు మళ్లీమళ్లీ ఆరబెట్టి వరి ధాన్యాన్ని శుద్ధి చేయడం జరుగుతుందన్నారు.
కానీ గ్రామానికి చెందిన ఇద్దరు ముగ్గురు బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి విజయ్ సంతు రెడ్డి వారికి సంబంధించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టకుండానే తడిసిన ధాన్యం వరికోసిన ఒకటి రెండు రోజులలో బస్తాలు నింపి ధాన్యాన్ని లారీలల్లో ఎక్కించడం జరుగుతుంది రైతులు ఆవేదన చెందుతున్నారు . రైతులేమో కొనుగోలు సెంటర్ల చుట్టూ తిరుగుతూ తడిసిన వడ్లను అష్ట కష్టాలు పడుతూ మళ్లీ మళ్లీ ఆరబెట్టి సీరియల్ కొరకు ఎదురు చూస్తే నాయకులేమో ఇండ్ల దగ్గర వరి ధాన్యం పోసుకొని రాత్రికి రాత్రి ధాన్యాన్ని బస్తాలలో నింపి లారీలల్లో ఎక్కించడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. నాయకులకు ఒక న్యాయమా రైతులకు మరో న్యాయమా అని రైతులు ఆవేదన చెందుతున్నారు.అకాల వర్షానికి ధాన్యం తడిసి ఒకపక్క మొలకలు వస్తుంటే నాయకులు వరి కోసిన రెండు రోజులలో ధాన్యం లారీలల్ల చేర్చడం ఎంతవరకు సమంజసం అని




రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అంతే అధికారం లేనప్పుడు అంతేనా? ఇలా కొనసాగితే రైతుల పరిస్థితి ఏంటని వారి ప్రశ్నిస్తున్నారు. సెంటర్లలో రైతుల బస్తాలు తూకం వేసి లారీలు రాక ఇబ్బంది పడుతున్న రైతులు కానీ అప్పటి కప్పుడు నాయకులకు లారీలు తెప్పించి ధాన్యాన్ని నింపి తరలించడం ఇదే న్యాయమని అంటున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా అధికారులు రైతుల ధాన్యాన్ని వీలైనంత తొందరగా లారీలు పంపించి ధాన్యాన్ని తరలించాలని రైతులు వేడుకుంటున్నారు ఇలానే కొనసాగితే సెంటర్ల దగ్గర ధర్నా చేస్తామని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
21-05-2024 మంగళవారం



# ఓయూలో 'డీబీటీ - బిల్డర్' ప్రైమరీ సెల్ కల్చర్ ల్యాబ్ ప్రారంభం

**ఓయూ క్యాంపస్, నేటిధాత్రి :** ఉస్మానియా యూనివర్సిటీ జెనెటిక్స్ విభాగంలో 'డీబీటీ - బిల్డర్' ప్రైమరీ సెల్ కల్చర్ ల్యాబ్‌ను అధికారులు సోమవారం ప్రారంభించారు. కేంద్రప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో టెక్నాలజీ పథకమైన బూస్ట్ టు యూనివర్సిటీ ఇంటర్‌డిసిప్లినరీ లైఫ్ సైన్స్ డిపార్ట్‌మెంట్స్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ (డీబీటీ - బిల్డర్)కింద ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. దీని కింద ఓయూకు అయిదేళ్లకు గాను ఒక ప్రాజెక్టుకు రూ.8.03 కోట్లు మంజూరయ్యాయి. ఈ ప్రాజెక్టుకు కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ స్మిత సి. పవార్, కోకోఆర్డినేటర్లుగా ప్రొఫెసర్ జితేందర్ నాయక్, ప్రొఫెసర్ కరుణ రూపాల వ్యవహరించనుండగా, మొత్తం వివిధ విభాగాలకు చెందిన 18 మంది అధ్యాపకులు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్లుగా పనిచేయనున్నారు. ల్యాబ్‌లో అధునాతన పరికరాలను సమకూర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దాసరి నరేష్ ఆధ్వర్యంలో జూ.ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

## ప్రభుత్వ దావఖానా లో రక్తదానం చేసిన అభిమానులు



**పరకాల, నేటిధాత్రి :** హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో సోమవారం రోజున నందమూరి తారకరామారావు(జూనియర్ ఎన్టీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని దాసరి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా అమ్మ అశోక్ హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అశోక్ చేతుల మీదుగా పండ్లపంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలోసాయి, ప్రణయ్, సంజయ్,విష్ణు,నాగరాజు,మోహన్, పవన్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గొండిలో గొర్రెల దొంగల హల్ చల్

- వరుస దొంగతనాలతో నర్సంపేట డివిజన్ ప్రజల్లో అలజడి.
- పోలీసులకు సవాల్ మారిన పశువుల దొంగతనాలు..
- నంబర్ లేని బ్లాక్ కారులో వచ్చి దొంగతనాలు చేస్తూ...
- బాధితుల పిర్యాదు,కేసు నమోదు చేసిన ఎస్సై పరమేష్..







గత నెల 21 న జరిగిన గొర్రెల అపహరణకు ఉపయోగించిన బ్లాక్ కలర్ కారు సీసీ కెమెరాల పుటేజి.. (ఫైల్ ఫోటో...)

**నర్సంపేట, నేటిధాత్రి :** దుగ్గొండి మండలంలో గొర్రెలు,మేకల దొంగలు హల్ చల్ చేస్తున్నారు. రోడ్ల పక్కన పాకల్లో నిద్రిస్తున్న గొర్లు,మేకలను అపహరించారు. ఈ సంఘటన దుగ్గొండి మండలంలోని గోపాలపురం,దుగ్గొండి మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. దుగ్గొండి ఎస్సై పరమేష్ ,బాధితులు తెలిపిన దుగ్గొండి మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఎలబోయిన బుచ్చయ్య అనే గొర్ల పెంపకం దారి తనకు ఉన్న గోర్లను నల్లబెల్లి దుగ్గొండి ప్రధాన రహదారి పక్కన గల ఇంటి ముందు పాకలో ఉంచాడు. సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నంబర్ లేని బ్లాక్ కలర్ కారులో తన ఇంటి వద్దకు వచ్చి గొర్లను అపహరించి కారులో వేసుకుంటున్న సమయంలో అదే గ్రామానికి చెందిన హనుమాన్ దీక్ష మాల ధారణ స్వాములు స్నానానికి లేచారు. బుచ్చయ్య ఇంటివద్ద గుర్తు తెలియని వ్యక్తులు గొర్లను అపహరిస్తుండగ గమనించి వారు కేకలు వేయడంతో దుండగులు గొర్రెలను అక్కడే వదిలిపెట్టి వారు తెచ్చుకున్న బ్లాక్ కలర్ కారులో దుగ్గొండి వైపుకు పారిపోయారు. ఇదే క్రమంలో దుగ్గొండి మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ పక్కన గల ఎలబోయిన రాజు అనే గొర్ల పెంపకందారుల ఇండ్ల వద్ద ఉన్న గొర్రెలు,మేకలను ఎత్తుకెళ్లారని బాధితుడు రాజు ఆరోపించారు. ఇంటి వద్ద గల గొర్లమంద వద్ద ఎవరు లేరని భావించిన గుర్తుతెలియని వ్యక్తులు గొర్లను అపహరించారని వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

## వరుస దొంగతనాలతో నర్సంపేట డివిజన్ ప్రజల్లో అలజడి..

నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా గొర్లు,మేకలు,పశువుల వరుస దొంగతనాలు జరుగడం వలన ప్రజల్లో అలజడి మొదలయ్యింది. గత నెల రోజుల ఇదే గొర్రెలు,మేకలను గుర్తుతెలియని వ్యక్తులు అదే బ్లాక్ కలర్ కారులో వచ్చి దొంగతనాలకు పాల్పడ్డారని దుగ్గొండి,నల్లబెల్లి ఈ రెండు మండలాల పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు అయ్యాయి. గత నెల 21 న అర్ధరాత్రి దుగ్గొండి మండల కేంద్రంలోని సోనబోయిన కుమారస్వామి అనే వ్యక్తి ఇంటి వద్ద ఉన్న గొర్లను ఇదే బ్లాక్ కలర్ కారులో వచ్చిన దుండగులు గొర్రెలను ఎత్తుపోయారని పిర్యాదులతో ఇప్పటికే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అలాగే ఇటీవల నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వాపురం అర్ధరాత్రి పశువులను అపహరిస్తున్న మహిళా పట్టుపడగ బాధితులు పోలీసులకు అప్పజెప్పారు. ఈ సంఘటన జరిగి వారం రోజులు కాకముందే దుగ్గొండి మండలంలో మేకలు,గొర్రెలను అదే కారు బ్యాచ్ దొంగతనాలకు పాల్పడటం ప్రజల్లో గుబులుపుట్టిస్తుంది.

## పోలీసులకు సవాల్ మారిన పశువుల దొంగతనాలు...

గత నెల రోజులుగా నర్సంపేట డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో గొర్రెలు,మేకలు,అవులు అపహరణ కావడం ఇప్పటికే గత నెల రోజుల నుండి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు నమోదు అయ్యాయి. ఇప్పుడు మరల బ్లాక్ కలర్ కారులో గొర్రెలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేయడం అవి పోలీసులకు సవాల్ గా మారాయి. గొర్రెలు,మేకలను పశువులను అపహరుస్తున్న దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని డివిజన్ పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

# నేడు శ్రీ మత్స్యగిరిస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం



**శాయంపేట, నేటిధాత్రి :** శాయంపేటమండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి కలియుగంలో కోరిన కోర్కెలు తీర్చే దైవముగా ప్రసిద్ధిగాంచిన కాకతీయ రాజుల కళా వైభవానికి ప్రత్యేకగా నిలిచిన మత్స్యగిరి స్వామి ఆలయం ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి పంచమ రాత్రి ఆగమ శాస్త్రం ప్రకారం శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది .ఆ క్రమంలో మంగళవారం నుండి శనివారం వరకు నిర్వహించుటకు చలువ పందిళ్లు వేసి ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. ఆలయ చరిత్ర శాయంపేట గ్రామ పొలిమేరలోని మచ్చర్లగుట్టపై శ్రీ మత్స్యగిరి స్వామి ఆరు శతాబ్దాల క్రితం 568 సంవత్సరాల క్రితం కొలువు దీరినట్లు పూర్వీకులు పేర్కొంటున్నారు. మహావిష్ణువు దుష్టశిక్షణకై దశావతారాలలో భాగంగా మొదట మత్స్యవతారంగా వెలసినట్లు చెబుతున్నారు మచ్చర్లయగుట్ట వద్ద గ్రామ్య భాషలో శాలివాహన శకంలో వేయించిన శిలాశాసనం ద్వారా ఆనాటి దేవాలయ చరిత్ర తెలియజేస్తుంది గుట్ట లోపల బండరాయిపై సహజ సిద్ధంగా మచ్చా అవతారంలో దర్శనమిస్తారు ఈ గుట్ట లోపటికి వెళ్లేందుకు ఒకే ఒక చిన్న మార్గం ఉంటుంది ఇక్కడ 14 దేవాలయాలు 24 మంది అర్చకులు ఉండేవారని ఈ శిలా శాసనం ద్వారా తెలుస్తుంది అప్పుడు నిర్మించిన దేవుని చెరువు నేటికీ అదే దేవుని చెరువు పేరుతో పిలువ బడుతున్నది. కాకతీయ సామంత రాజు కొత్త గట్టు సీమ పాలకుడు రేచర్లదర్శనాయుడు తన తల్లిదండ్రులు సింగమాంబ సింగమ నాయుడు దేవాలయం నిర్మించినట్లు తెలుస్తుంది కాలక్రమంలో మచ్చర్లయ గుట్ట వద్ద నుంచి గ్రామం దూరంగా వెళ్లిపోయింది గ్రామం మధ్యలో రాతితో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయాన్ని నిర్మించారు దేవాలయ గోపురం పైన మహావిష్ణువు దశావతారాలు భక్తులకు దర్శనమిస్తాయి.



కల్యాణోత్సవ కార్యక్రమం మే 21 మంగళవారం ఉదయం తోలక్కం ప్రారంభం పుట్ట బంగారు సేవ మధ్యాహ్నం ధ్వజారోహణం గరుడ ముద్దా (సంతానం లేని దంపతులు గరుడ ముద్ద ప్రసాదం స్వీకరించగలరు) సాయంత్రం ఎదురుకోళ్లు తేదీ 22 బుధవారం ఉదయం 11 గంటలకు కళ్యాణోత్సవం మధ్యాహ్నం ఒంటిగంటకు మహా అన్నదాన కార్యక్రమం తేదీ 23 గురువారం ఉదయం పూర్ణాహుతి సాయంత్రం 6 గంటలకు గజవాహన సేవ గుట్టమీదికి పోవడం తేదీ 24 శుక్రవారం సాయంత్రం రథోత్సవం అలుకతీరుట తేదీ 25 శనివారం ఉదయం చక్రవరీ సాయంత్రం నాకబలి నాగవల్లి పండిత సన్మానంతో ఉత్సవాలు ముగిస్తాయని దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు.

# బొందివాగు నాలాను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



కార్యక్రమంలో 28వ డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ళ సంపత్ పాల్గొని మున్సిపల్ కమిషనర్ కి అక్కడి సమస్య గూర్చి వివరిస్తూ తెలిపారు.

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్లోని బొందివాగు నాలా సమస్యను మంత్రి కొండా దంపతుల దృష్టికి తీసుకువెళ్లగా, వారు వెంటనే స్పందించి వరంగల్ మున్సిపల్ కమిషనర్ కి చెప్పగా, మున్సిపల్ కమిషనర్ స్పందించి, కమిషనర్ స్వయంగా వెళ్లి బొంది వాగు నాలాను పరిశీలించి రెండు మూడు రోజులలో అందులో ఉన్నటువంటి గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించి, వర్షాకాల ప్రభావ సమస్య నుంచి కొంత ఉపశమనం లభించే విధంగా ముందస్తు చర్యగా చర్యలు చేపట్టడం జరిగింది. సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క

# వినాయక హాస్పిటల్‌ను ప్రారంభించిన డాక్టర్ కాళీప్రసాద్

**పరకాల, నేటిధాత్రి :** హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో సోమవారం రోజున తుమ్మ వినాయక డయాగ్నోస్టిక్స్ మరియు హాస్పిటల్ ను డాక్టర్ కాళీప్రసాద్ ముఖ్య అతిదిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ నందు అన్ని విధాలా సదుపాయాలు కలవని పరకాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు సేవలు అన్ని విధాలా సేవలు అందించేందుకు డాక్టర్ లు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు తుమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ జిల్లా , నేటిధాత్రి :** హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని గ్రంథాలయంలో ఉన్న పట్టభద్రులను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వారితో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుక ప్రజా సమస్యల గురించి తెలిసిన వ్యక్తిగా ప్రజల కొరకు నిరంతరం ప్రశ్నించే గొంతుకగ ఎమ్మెల్సీగా గెలిపించే బాధ్యతను మనందరి పైన ఉంది నిరంతరము గత ప్రభుత్వం మీద ప్రశ్నిస్తూ ఎన్నో కేసులు పెట్టుకుని తెలంగాణకు ఏం కావాలో ఎలాంటి అన్యాయం చేస్తున్నారు వారిని దూషిస్తూ నిరంతరం ప్రజల మధ్యలోనే ఉన్న ప్రజా గొంతుతోనే గెలిపించాలి గెలిపించే దిశగా ప్రతి ఒక్కరు అడుగు వేయాలి పట్టభద్రులందరికీ న్యాయం జరగాలన్న తీన్మార్ మల్లన్న రావాలి. తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం ప్రజా సమస్యలపై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మన సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి పని చేయించే దిశగా తీన్మార్ మల్లన్న కృషి చేస్తారని ప్రతి ఒక్కరు ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారు కోరారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్న కొండేటి శ్రీధర్




కామారెడ్డి శాసనసభ్యులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ కాటిపల్లి వెంకటరమణారెడ్డి విచ్చేసి ప్రసంగించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్.

**వర్ధన్నపేట, నేటిధాత్రి :** వరంగల్ - నల్గొండ - ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా వర్ధన్నపేట రూరల్ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఇల్లంద గ్రామంలో ప్రైవేట్ ఉపాధ్యాయులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ - నల్గొండ - ఖమ్మం పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి తక్కలపల్లి శ్రీదేవి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు గార్లపాటి మంజుల రెడ్డి, వర్ధన్నపేట టౌన్ కన్వీనర్ జిల్లా ఓబీసీ నూర్చ ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజుగారు, బోయినపల్లి దేవేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# సత్తెమ్మకు మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు



**నర్సంపేట, నేటిధాత్రి :** నర్సంపేట మండలంలోని ఇటుకాల పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సతెమ్మ చిత్ర పటానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సతెమ్మ కుమారులు రంగు రాజు గౌడ్, ప్రసాద్ గౌడ్, సంతోష్ గౌడ్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఇటుకాలపల్లి గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర ఆనందం గౌడ్,మాజీ అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కట్ల సుధాకర్ గౌడ్,కోశాధికారి తాళ్లపెల్లి అశోక్ గౌడ్, ఆరెల్లి హరికిషన్ గౌడ్, ధోనికెల మోహన్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఆరెల్లి ఎల్లా గౌడ్, బుర్ర శివకుమార్ గౌడ్, పూజరి బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ ఎక్స్ రోడ్ నుండి ఆసిఫాబాద్ వరకు కొత్త రోడ్డున నిర్మించాలి

## గిరిజన ఆదివాసి విద్యార్థి సంఘ నాయకుడు జాదవ్ సుమేష్ డిమాండ్



**ఆదిలాబాద్, నేటిధాత్రి :** గత కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో పది సంవత్సరాలు పరిపాలించిన రహదారుల మరమ్మత్తులు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని గిరిజన ఆదివాసీ విద్యార్థి సంఘ నాయకులు జాధవ్ సుమేష్ ఆరోపించారు. గత ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ధపాలు పర్యటించారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రిగా సితక్క కొనసాగుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల్లో విస్తృతంగా పర్యటించారు. ఇక్కడి సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు.. ప్రతి నిత్యం వందలాది మంది ప్రయాణికులు, రహదారులుపై కొనసాగిస్తున్న , తరచు ప్రమాదాలు సంభవిస్తున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రమాదంలో మృతి చెందారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు, పర్యటన చేసి, రోడ్లు మరమ్మతులు చెప్పట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల గిరిజన ఆదివాసీ సంఘ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.

# నూతన ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి.

**శాయంపేట, నేటిధాత్రి :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే నూతన ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కీర్తిశేషులు సీనియర్ జర్నలిస్టు మామిడి శరత్ కు నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాలేశ్వరం నర్సయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ పూర్తి కాగానే రెవెన్యూ శాఖతో మాట్లాడి ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవన నిర్మాణానికి స్థలం కేటాయించి, భవనాన్ని నిర్మించి ఇస్తామని తెలిపారు. అది ఒక వేదికగా ఉంటుందని అన్నారు. జర్నలిస్టులు ఒక కుటుంబంల కలిసిమెలిసి ఉండాలని అన్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులను శాలువా మెమెంటోళ్ళతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గాడి పెల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంకణాల సంతోష్,, గుంటి విద్యాసాగర్, పెండ్యాల వేణుమాధవ్, ఐజేయు కౌన్సిల్ సభ్యులు కోడం రవీందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, హనుమకొండ జిల్లా శాఖ కోశాధికారి పురుషోత్తం, ప్రెస్ క్లబ్ కమిటీ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు చల్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు కొమ్ముల సతీష్, సహాయ కార్యదర్శి క్రాంతి కుమార్, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- రైతులు ఆందోళన చెందవద్దు...
- చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే.
- రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు..
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, నేటిధాత్రి :** గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా అలాగే గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను పట్ల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడారు. వర్షాలకు ధాన్యం తడిసిందని రైతులు ఆందోళన చెందవద్దని,కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని నాణ్యత లోపం పేరుతో రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కటింగులు చేయరాదని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం పట్ల రైతులను ప్రతిపక్ష పార్టీల నాయకులు ఉసిగొల్పడాన్ని ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లపై తక్షణమే దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశిస్తూ కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. నిత్యం నియోజకవర్గ రైతులకు అండగా నిలుస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.

# గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తరవాత పార్లమెంట్ ఎన్నికలు కూడా ముగిసాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచ్, మంగలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో సీట్లు సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామంటున్న ప్రభుత్వం.. ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయాలి. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపట్టాలి. లాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రాసమస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టిస్తున్నారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగిస్తున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది
వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. అందుకే వ్యక్తిగత మరుగుదొడ్లకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది.పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. గ్రామ పంచాయతీల్లో సరిపడా పారిశుధ్య సిబ్బంది లేకపోవడం సమస్యలకు కారణమవుతోంది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతోంది. చాలా పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు. ఆర్థికంగా బలోపేతం కాగలవు.

# పంచాయితీలను బలోపేతం చేయాలి


➤సర్పంచ్‌లను విశ్వాసంలోకి తీసుకోవాలి ➤గ్రామాల్లో ఉపాధి పనులను జోడించాలి




**హైదరాబాద్,నేటిధాత్రి:**
పంచాయితీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసి, పంచాయితీ రాజ్ విధులను సర్పంచ్‌కు బదిలీ చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చూడాల్సిఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమాంతర వ్యవస్థలను ఎత్తివేయాలి. కమిటీలు, వలంటీర్లతో సర్పంచ్‌ల బాధ్యత పూర్తి తగ్గి పోయింది, కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప మార్పు కానరాదని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించారు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం
అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుధ్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. దీనివల్ల పల్లెలు పరిశుభ్రంగా మారతాయి. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. ఇంతకాలం వంద రోజుల పనులు చేపట్టని కూలీలకు ఏవిధంగా పని చూపించాలనే ఆలోచిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం వూరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించవచ్చు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

# ఇష్టానుసారంగా మొరం దందా

## అనుమతులు లేకుండా రాత్రి తవ్వకాలు



ఓదెల(పెద్దపల్లి జిల్లా)నేటిధాత్రి:
ఓదెల మండలంలో ప్రకృతి వనరుల విధ్వంసం యదేచ్ఛగా కొనసాగుతోంది. ఒకవైపు మానేరులో ఇసుక, మరొకవైపు చెరువులలో మట్టి అక్రమార్కులకు వరంగా మారింది. మండలంలోని అనేక గ్రామాలలోని చెరువుల నుండి జెసిబి యంత్రాలను ఉపయోగించి అక్రమార్కులు మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారు.
గత పది రోజులుగా మండలంలోని కొమిర గ్రామంలో గల కొత్తచెరువు నుండి ఇష్టా రాజ్యంగా చెరువులో మట్టిని తవ్వి రాత్రి వేళలో తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చెరువులో అత్యధిక లోతులో జెసిబి యంత్రాలతో తవ్వుతూ మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఇష్టారాజ్యంగా జెసిబి యంత్రాలతో త్రవ్వకాల కారణంగా చెరువులో అనేక చోట్ల 10 నుండి 15 ఫీట్ల లోతులో గోతులు ఏర్పడుతున్నాయి. వర్షాకాలంలో ఈ గోతులలో నీరు నిండి భవిష్యత్తులో ఇవి ప్రజల పాలిట ప్రమాదాలుగా మారనున్నాయి.
చెరువులో ఏర్పడ్డ ఇలాంటి గోతుల వల్లనే గత సంవత్సరం జీలకుంట గ్రామంలో ఒక నిండు ప్రాణం బలయింది. ఒక రైతు తన ఎడ్ల బండి తో సహా చెరువులో ఏర్పడిన గోతిలో మునిగి మరణించారు. ప్రస్తుతం విచ్చలవిడిగా చెరువులో కొనసాగుతున్న అక్రమ తవ్వకాలు భవిష్యత్తులో రైతుల పాలిట యమపాషాలుగా మారనున్నాయి.

### ప్రభుత్వ ఆదాయానికి గండి

చెరువులో పూడిక పేరుకపోతే, ఆ మేరకు మాత్రమే త్రవ్వకాలు జరిపి అవసరమైన వారికి ప్రభుత్వం సీనరేజి చార్జీలు కట్టించుకుని మట్టిని సరఫరా చేయాల్సి ఉండగా, ఇలాంటి నిబంధనలు ఏమీ పాటించకుండానే అక్రమార్కులు రాత్రిపూట యదేచ్ఛగా ఇష్టానుసారంగా త్రవ్వకాలు జరిపి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. సీనరేజి చార్జీలలో స్థానిక గ్రామ పంచాయతీలు తమకు రావలసిన వాటా కోల్పోతున్నాయి.
ఇట్టి విషయమై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. అక్రమార్కులు అందజేసే ముడుపుల కారణంగానే ఎవరిపైనా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని చెబుతున్నారు. అక్రమార్కులు అందజేసే ముడుపులలో ఎవరి వాటా ఎంత అని వారు చర్చించు కుంటున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఇప్పటికైనా మామూళ్ల మత్తు వదిలి రైతుల ప్రయోజనాలను కాపాడాలని వారు కోరుతున్నారు. కళ్ళ ఎదుట లక్షలాది రూపాయల విలువ చేసే ప్రకృతి సంపద, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరలించుకు పోతుంటే, అధికారుల అలసత్వం వెనుక గల మతలబు ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ఎస్సారెస్పీ, రెవెన్యూ అధికారుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అవో పాకు విద్యార్థుల కృతజ్ఞతలు




**అవోపా ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ పాలీసెట్ పరీక్షలో 240 మంది విద్యార్థులు హాజరు**

వనపర్తి నేటిదాత్రి :
వనపర్తి పట్టణంలో రావుస్ జూనియర్ కళాశాలలో న ఆదివారం నాడు వనపర్తి పట్టణ అ వో ప ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ పాలీసెట్ పరీక్షలో 240 మంది విద్యార్థులు పాల్గొన్నారని పట్టణ ఆవోప అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు ఎల్ రవికుమార్ సంబు వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు పాలీసెట్ డిప్లమా ఇంజనీరింగ్ ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించామని వారు పేర్కొన్నారు టాప రుగా ఇంజనీరింగ్ కే మని చరణ్ 120 మార్కులకు గాను 101 మార్కులు జి వైష్ణవ రెడ్డి 120 మార్కులకు గాను 98 మార్కులు అగ్రికల్చర్ నవీన్ 150 మార్కుల గాను 115 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారని కార్తికేయ 150 మార్కులకు గాను 98 మార్కులు సాధించారని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా మోడల్ పోలిసెట్ పరీక్ష నిర్వహించినందుకు విద్యార్థులు వనపర్తి పట్టణ అవో పకు కృతజ్ఞతలు తెలిపారు

# విలేకరులపై దుష్ప్రచారం చేయవద్దు



వనపర్తి నేటిదాత్రి :
వనపర్తి పట్టణంలో జిల్లా కేంద్రానికి చెందిన విలేకరులు ప్రింట్ ఎలక్ట్రానిక్ లలో నిజాయితీగా పని చేసే వారిని దుష్ప్రచారం చేయవద్దని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎ మ్ ఏ ఖాదర్ పాషా ఒక ప్రకటనలో కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో విలేకరులు గతంలో అవినీతి అక్రమాలను పత్రికల ద్వారా ప్రభుత్వ ని కి ప్రజల కు ఎప్పటికప్పుడు ఎవరి బెదిరింపులకు భయపడకుండా వెలుగులోకి తెచ్చారని ఆయన తెలిపారు కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన ఒక విలేఖరి వాట్సప్ మెసేజ్లు పెట్టి వనపర్తి లో నిజాయతీ గా వార్తలు రాసి విలేకరి కి బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు ఆ విలేఖరి గురించి వనపర్తి లో ప్రభుత్వ అధికారులను అన్ని రాజకీయ పార్టీల నాయకులను వివిధ వ్యాపార వర్గాలను ప్రజలను విచారణ చేస్తే వాస్తవాలు తెలుస్తాయని ఆ విలేకరి బెదిరింపులకు తాటాకు చప్పులకు వనపర్తి విలేకరులు భయపడర ని ఆయన తెలిపారు వనపర్తి జిల్లా కేంద్రంలో పనిచేసే విలేకరుల కు తెలంగాణ జన సమితి అండగా ఉంటుందని వారికి ఏ సమస్య వచ్చినా జన సమితి ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు గతంలో ప్లాట్ల రాని విలేకరులకు తెలంగాణ జన సమితి అండగా నిలిచిందని ఆయన తెలిపారు ప్రస్తుతం వనపర్తి నియోజకవర్గం లో అక్రిడేషన్ ఉన్న విలేకరులకు లేని విలేకరులకు జిల్లా కలెక్టర్ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి ఎ అవుట్ తో తో కూడిన ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మించుకోవా డా నికి 10 లక్షలు ఉచితంగా ఇవ్వాల ని ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు విలేకర్లకు ఇళ్ల స్థలాల విషయం లో తెలంగాణ జన సమితి పూర్తి అండ గా ఉంటుందని ఖాదర్ తెలిపారు

# ఆలయ ఖర్చులకై విరాళం

**శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విరాళం అందజేయత -మద్దుల ప్రశాంత్ పటేల్**



వీణవంక,(కరీంనగర్ జిల్లా). నేటిధాత్రి:
వీణవంక మండల కేంద్రంలోని ఆదివారం రోజున జరిగిన అతి పురాతన ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు ఆలయ ఖర్చులకై వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ 5016/- రూపాయలు ఆర్థిక విరాళాన్ని వీణవంక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయానికి ఖర్చులకు విరాళం అందజేయగా ఆలయ అర్చకులు గోవింద స్వాములు, హనుమాన్ స్వాములు, ప్రశాంత్ ను ఘనంగా సన్మానిం చారు.

# మాట తప్పం.. నెరవేర్చుతాం

➤ఇచ్చిన మాట ప్రకారం వాల్మీకి లక్ష్మి దేవర గుడి నిర్మాణ పనులు మొదలు
➤కాంగ్రెస్ జైపూర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ ఫయాజుద్దీన్



జైపూర్, నేటిధాత్రి:
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో వాల్మీకి కులస్తుల కులదైవమైన లక్ష్మీ దేవర గుడి నిర్మాణం పూర్తి చేసి ఇస్తామని గత శాసనసభ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తరపున జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఫయాజుద్దీన్ వాల్మీకి సంఘం నాయకులకు మాట ఇవ్వడం జరిగింది.ఎన్నికల తరువాత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తామని గతంలోనే మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ వాల్మీకుల కుల దైవం లక్ష్మీ దేవర ఆలయ నిర్మాణంలో భాగంగా ఆదివారం రోజున జైపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో స్లాబ్ పనులను ప్రారంభించడం జరిగింది. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప నాయకుడు మా వివేక్ వెంకటస్వామి అని వాల్మీకి కుల సంఘ నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఫయాజుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలను అన్ని మతాలను సమానంగా అక్కున చేర్చుకుంటుందని, ఎల్లవేళలా ప్రజలకు సేవ చేసుకునే ఉద్దేశంతో పని చేస్తామని ప్రజల ఆశీస్సులు మాకు ఎల్లపుడు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఫయాజుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వాల్మీకి కుల సంఘ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు



చందుర్తి, నేటిధాత్రి:
చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను సోమవారం స్థానిక ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగా వాలీబాల్ 10 టీంలు,కబడ్డీ 8 టీములు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఇందులో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ టీములకు బహుమతులు అందజేసి జిల్లా స్థాయికి పంపుతామని అన్నారు.ఆసక్తిగల యువతి యువకులు క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అందరిలో మనం ఉండాలి !

**( ఆధ్యాత్మిక చింతన )**

**తిరుమల,నేటిధాత్రి:**
సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసిన వాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది.
అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది– అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి– ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించి నప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే– మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.



# ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

**టెహ్రాన్,నేటిధాత్రి:**
హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందారు. ఈ విషయాన్ని స్థానిక మీడియా ధృవీకరించింది. అధ్యక్షుడితో పాటు ఆ దేశ విదేశాంగ మంత్రి కూడా ఈ ఘటనలో చనిపోయారు. ఓ ఆనకట్ట ప్రారంభానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో.. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ అదుపు తప్పి, తూర్పు అజర్‌బైజాన్ సరిహద్దుల్లోని జోల్ఫా ప్రాంతంలో కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ మొత్తం కాలిపోవడంతో.. అందులో ఉన్న వ్యక్తులందరూ ప్రాణాలు విడిచారు. ప్రస్తుతం అక్కడ ఇతర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం అజర్‌బైజాన్ సమీపంలో ఇరుదేశాలు సంయుక్తంగా నిర్మించిన ఓ ఆనకట్ట ప్రారంభోత్సవానికి ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ వెళ్లారు. ఆ కార్యక్రమం ముగించుకొని అధ్యక్షుడు హెలికాప్టర్‌లో తబ్రిజ్ నగరానికి తిరుగు పయనమయ్యారు. అయితే.. భారీ పొగమంచు మధ్య పర్వతప్రాంతాలను దాటుతున్న సమయంలో హెలికాప్టర్ అదుపు తప్పి, జోల్ఫా ప్రాంతంలో నేలను బలంగా తాకింది. దీంతో.. హెలికాప్టర్‌లో మంటలు చెలరేగి, పూర్తిగా దగ్ధమైంది. హెలికాప్టర్ గల్లంతైన విషయం తెలియగానే.. అధికారులు అప్రమత్తమై దాని ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రతికూల వాతావరణ నేపథ్యంలో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మానవరహిత విమానాల ద్వారా ప్రమాద స్థలాన్ని గుర్తించి.. సోమవారం ఉదయం రెస్క్యూ బందాలు అక్కడికి చేరుకున్నాయి. ఇబ్రహీం రైసీ మృతితో ఇరాన్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ సుప్రీం అయతుల్లా ఖమేనీకి ఇబ్రహీం రైసీ అత్యంత సన్నిహితుడు. 2021 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. అయితే.. తన ప్రత్యర్థుల్ని పక్కకు తప్పించి, ఆయన తక్కువ ఓటింగ్‌తో ఈ ఎన్నికల్లో గెలుపొందడం.. అప్పట్లో తీవ్ర వివాదాస్పదమైంది. ఖమేనీకి వారసుడిగా గుర్తింపు పొందిన ఇబ్రహీం.. 1988లో ఖైదీలను సామూహికంగా ఉరితీసినందుకు ఆంక్షల్ని ఎదుర్కొంటున్నారు. తాను అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పటి నుంచి ఇరాన్‌లో ఇస్లామిక్ చట్టాలను కఠినతరం చేయాలని ఆదేశించారు. తన హయాంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారుస్తానని పదేపదే చెప్పేవారు. హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ఇబ్రహీం రైసీ మృతి విచారకరం. రైసీ మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. ఇరాన్- భారతదేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం రైసీ చేసిన కృషిని మరవలేం. రైసీ కుటుంబ సభ్యులు, ఇరాన్ ప్రజలకు సంతాపం తెలియజేస్తున్నా. ఈ కష్ట సమయంలో ఇరాన్‌కు భారతదేశం అండగా నిలుస్తోంది అని' ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ఇబ్రహీం రైసీ, విదేశాంగ మంత్రి హెచ్ అమీర్ మృతి తనను తీవ్రంగా కలచి వేసింది. ఆ ఇద్దరు నేతలతో పలు సమావేశాల్లో పాల్గొన్నా. ఈ జనవరిలో ఓ సమావేశంలో కలిశాం. ఇద్దరు నేతల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం. ఈ కఠిన సమయంలో ఇరాన్ ప్రజలకు అండగా నిలబడతాం అని' విదేశాంగ మంత్రి జై శంకర్ ట్వీట్ చేశారు.

## ఇరాన్ తదుపరి అధ్యక్షుడిపై చర్చ

### ఖొమేనీ ఆశిస్సులు ఉంటే ఉపాధ్యక్షుడికి ఛాన్స్

**టెహ్రాన్,నేటిధాత్రి:**
హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందడంతో ఇప్పుడు తదుపరి దేశాక్షుడు ఎవరన్న చర్చ మొదలయ్యింది. రైసీ మృతిని ఆ దేశ స్థానిక మీడియా ధృవీకరించింది. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇంతలో ఇరాన్ తదుపరి అధ్యక్షుడు ఎవరనే చర్చ మొదలైంది. రైసీ రాజకీయ వారసత్వాన్ని ఎవరు స్వీకరించనున్నారన్నది త్వరలో తేలనుంది. ఇరాన్ రాజ్యాంగంలో గల ఆర్టికల్ 131 ప్రకారం అధ్యక్షుడు ఆకస్మాత్తుగా చనిపోతే ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్, పార్లమెంట్ స్పీకర్, న్యాయ విభాగ అధిపతితో కౌన్సిల్ ఏర్పాటు చేస్తారు. కౌన్సిల్ ప్రతిపాదన మేరకు ఉపాధ్యక్షుడు బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. ఖమేని ఆమోదం లభిస్తే వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకుంటారు. అలా తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. 50 రోజుల్లోపు కొత్త అధ్యక్షుడి కోసం ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. పాలన అందించడంలో మహ్మద్‌కు అనుభవం ఉంది. ఇదివరకు సెటాడ్ అనే ఫౌండేషన్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. 1979లో ఇస్లాం విప్లవం తర్వాత జప్తు చేయబడిన ఆస్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిందే సెటాడ్. మహ్మద్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలంటే ఇరాన్ కీలక నేత ఖమేని ఆమోదం తప్పనిసరి అవుతుంది. మహ్మద్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో అతని ఎన్నికకు ఇబ్బందులు ఉండకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రైసి వారసుడిగా మహ్మద్ మొఖ్బర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అంతర్జాతీయ అంశాలపై మంచి పట్టు ఉంది. సెటాడ్ ఫౌండేషన్ కోసం చేసిన పనులు మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. 2010లో మహ్మద్ పేరును యూరోపియన్ యూనియన్ ఆంక్షలు జాబితాలో చేర్చింది. అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యకలాపల్లో పాల్గొన్నారని ఆరోపణలు రావడంతో చర్యలు తీసుకుంది. రెండేళ్ల తర్వాత ఆంక్షల జాబితా నుంచి మహ్మద్ పేరును యూరోపియన్ యూనియన్ తొలగించింది. అలా మహ్మద్ సెటాడ్‌లో పని చేసి ఒకవిధంగా పేరు సంపాదించారు. 2021లో ఇరాన్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రైసీ ఆకాల మరణంతో అధ్యక్షుడు అయ్యే అవకాశం వచ్చింది.

# ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- తొలిదశలో అత్యంత పేదలకు అవకాశం
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు
- అన్యాయంగా కార్డు ఉన్నవారు సరెండర్ చేయాలి
- ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



**ఖమ్మం,నేటిధాత్రి:**
తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. అయితే అక్రమంగా కార్డులు ఉన్నవారు, అర్హత లేకున్నా పొందిన వారు స్వచ్ఛందంగా కార్డులు వాపస్ చేయాలన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి, పోలేపల్లి లో నిర్వహించిన ప్రజా సమస్యలపై ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలనుంచి మంత్రి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో సమస్యలపై మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాలు అందజేసిన ప్రజలు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచానని, అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి నా గెలుపు కోసం శ్రమించి పనిచేసి అద్భుతమైన మెజారిటీతో గెలిపించారు. మీ ఇంటి పెద్దకొడుకుగా మీ అందరి కోసం పనిచేస్తా' అని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో నిర్వహించిన ప్రజల వద్దకె శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాం రెడ్డి గెలుపు కోసం కూడా అందరూ కృషి చేశారన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం లేకుండానే ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా పేద వాళ్లలో అతి పెదవాళ్ళకి ఇళ్ళు ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలేరులో ఏ ఒక్కరూ మంచినీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిజమైన పేదవారికి సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పాలేరు ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పోగొట్టుకోనన్నారు. ఎన్నికలు ఉన్నా.. లేకపోయినా నిత్యం పాలేరు ప్రజల మధ్యే ఉంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం

**భద్రాద్రి కొత్తగూడెం,నేటిధాత్రి:**
పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం. అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఇచ్చిన ఉద్యోగాల విషయంలో సరిగా ప్రచారం చేసుకోలేక పోయామని అన్నారు. అలాగే అబద్దాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని అక్కసు వెళ్లగక్కారు. పట్టభద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కెటిఆర్ ప్రచారం చేశారు. ఇత్తందు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఐదారు నెలల కిందట కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టి, మొత్తానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చింది. అధికారం కోల్పోయినందుకు బాధలేదు. అధికారం శాశ్వతం కాదు. మార్పు అని ఓటేసిన పాపానికి.. గత ప్రభుత్వంలో ఏం జరిగింది..? ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుంది..? అనేది తెలంగాణ ప్రజలకు అర్థమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. నిరుద్యోగులు, యువతకు మేం దూరమయ్యాం. గత పదేండ్లలో దేశంలో ఎక్కడా చేయని విధంగా ఉపాధి కల్పన కల్పించాం. 2014 నుంచి 2024 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చింది. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఉద్యోగ నియమాకాలు జరిగాయో లెక్కలతో సహా మీ ముందు పెడుతాం. ఈ దేశంలో ఇంతకంటే గొప్పగా ఉపాధి కల్పన జరగలేదు. మీరెన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పండి అని అడిగితే కాంగ్రెస్, బీజేపీ నాయకుల వద్ద సమాధానం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేసినప్పటికీ ఈ ప్రభుత్వం పని చయలేదని సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగింది. చదువుకున్న యువత ఈ వాదనకు ఆకర్షితులై మాకు దూరమయ్యారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోవాలని మనవి. మేం ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మేం ప్రచారం చేసుకోలేదు. అది మా తప్పు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం రాదు కాబట్టి ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించాం. ప్రయివేటు రంగంలో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాం. దాదాపు 24 లక్షల మందికి ఉపాధి అవకాశాలు సృష్టించాం. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో ఉపాధి కల్పనకు ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను చేయడమే కాకుండా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. వైద్య విద్య చదవే అవకాశం దొరికింది. కొత్తగూడెంలో కూడా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే. 65 ఏండ్లలో తెలంగాణలో ఏర్పాటైంది 3 మెడికల్ కాలేజీలు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశాం. విద్యావ్యాప్తి, ఉపాధి కల్పనకు, ప్రయివేటు రంగంలో పెట్టబడులకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కృషి చేశామని కేటీఆర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఓ విద్యావంతుడు పోటీ చేస్తున్నాడు.. కాంగ్రెస్ తరఫున ఓ బ్లాక్ మెయిలర్ పోటీ చేస్తున్నాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.

ప్రజా జీవితంలోకి వచ్చిన విద్యావంతుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి. కాబట్టి ఓటేసే ముందు అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఓటేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు మనకు కావాల్సింది ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు.. ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతులు కాదు. మనకు కావాల్సింది ధిక్కారు స్వరాలు.. అధికార స్వరాలు కాదు. ఇవాళ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి మందబలం ఉంది. మాట తప్పినా మమ్మల్ని అడిగేవారు ఎవరూ లేరనే ధీమా ఉంటది. అదే మండలిలో మన నాయకులు ఉంటే ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశం ఉంటుంది. పచ్చి అబద్దాలు చెప్పి రేవంత్ ప్రజలను మోసం చేస్తున్నాడు . ఆరు గ్యారెంటీలకు ఐదు గ్యారెంటీలు అమలు చేశానని రేవంత్ నిస్సిగ్గుగా చెబుతున్నాడు. ఒక్క ఫ్రీ బస్సు మాత్రమే అమలైంది. ఫ్రీ బస్సుపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాట్లప్పుడు కేసీఆర్ రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లప్పుడు రేవంత్ రెడ్డి రైతుబంధు వేశారని టీఆర్ పేర్కొన్నారు. నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం బాగైంది. 2014లో వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉండే. 2023 నాటికి వ్యవసాయ ఉత్పత్తుల్లో ముఖ్యంగా వరి ధాన్యంలో హర్యానా, పంజాబ్‌ను తలదన్ని అగ్రస్థానానికి ఎగబాకింది. రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిండు. నాకు ఒక్క అవకాశం ఇస్తే డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ అన్నాడు. జూన్ 9 వస్తుంది.. ఆరు నెలలు గడిచిపోయింది. కానీ రుణమాఫీ కాలేదు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగి పారేయాలంటే.. దమ్మున్న ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చానని రేవంత్ అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పచ్చి అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యావంతులు కర్రుకాల్చి వాత పెట్టాలి. మీరు ఉదాసీనంగా ఉంటే మరిన్ని అబద్దాలాడుతూ, అసలు హామీలే ఇవ్వలేదని అంటారు. మొదటి ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని రేవంత్ హామీ ఇచ్చిండు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా కొత్తగా ఇవ్వలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని బుకాయిస్తున్నాడు దబాయిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజులేకుండా ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. కేసీఆర్ హయాంలో టెట్‌కు దరఖాస్తు ఫీజు రూ. 400 పెడితే.. ఇదే రేవంత్ నానా యాగీ చేసిండు. ఇవాళ టెట్ పరీక్షకు వెయ్యి పెట్టిండు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మొదటి కేబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ వేస్తామన్నారు. ఆ హామీ కూడా నెరవేరలేదు. సింగరేణిలో 24 వేల వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. సింగరేణిని అదానీకి అమ్మేందుకు రేవంత్ సిద్ధంగా ఉన్నాడు. ఇదే విషయంపై మోదీతో రేవంత్ కూడబలుక్కున్నాడు. చివరకు సింగరేణిని కూడా ప్రయివేటుపరం చేస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

### జూన్ 3 వరకు పొడిగించిన ప్రత్యేక కోర్టు



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3 వరకు కోర్టు పొడిగించింది. సోమవారంతో కస్టడీ ముగిసింది. దీంతో ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు మధ్యాహ్నం 2 గంటలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే విషయంపై రౌస్ అవెన్యూ కోర్టు విచారించింది. అయితే కవితను కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈడీ, సీబీఐ అధికారులు హాజరుపరిచారు. సీబీఐ కేసులో కవితకు జ్యుడీషియల్ రిమాండ్ జూన్3 వరకు కోర్టు పొడిగించింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ దాఖలు చేసిన తాజా ఛార్జ్ షీట్‌పై విచారణ కొనసాగుతోంది. తాజా ఛార్జ్ షీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై కోర్టు విచారణ జరుపుతుంది. తాజా ఛార్జ్ షీట్‌లో కొన్ని అంశాలపై సీబీఐ అధికారులను జడ్జి కావేరి బవేజా వివరణ అడిగారు. 15 నిమిషాలు కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. కాగా.. మార్చి 26 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో కవిత ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన రెండు కేసుల్లోనూ నేటితో రిమాండ్ ముగుస్తోండటంతో కవితను ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు పరిచారు. కవిత బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు చాలా ప్రయత్నించారు. ఇప్పటికే కోర్టు పలుమార్లు ఆమెకు బెయిల్ రిజెక్ట్ చేసిన విషయం తెలిసిందే.

# తెలుగు రాష్ట్రాల్లో మరో రెండురోజులు వానలు..



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఏపీ, తెలంగాణలో రాగల మూడురోజుల్లో తేలికపాటి నుంచి మోసర్తు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ విభాగం తెలిపింది. ఆదివారం దక్షిణ ఇంటీరియర్ తమిళనాడు, పరిసర ప్రాంతాలు మీదుగా కొనసాగిన ఉపరితల ఆవర్తనం సోమవారం దక్షిణ కోస్తా, తమిళనాడు పరిసర ప్రాంతాల మీదుగా సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుకు విస్తరించి.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని.. మరో ద్రోణి దక్షిణ కోస్తా, తమిళనాడు మీదుగా ఉపరితల ఆవర్తనం ఇంటీరియర్ కర్ణాటక వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

ఈ నెల 22 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. 24 వరకు వాయుగుండంగా మారే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దాంతో ఏపీలో రాగల మూడురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో సోమవారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

మంగళవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 22న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, జోగులాంబ తదితర జిల్లాల్లో వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

# కాంగ్రెస్‌వి జూటా హామీలు


- బడి పంతుళ్లపై లాఠీలు.. బడుగు జీవులకు జూటా హామీలు..
- ఇదీ రేవంత్ పాలన అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు



**నల్లగొండ,నేటిధాత్రి:**
బడి పంతుళ్లపై లాఠీలు.. బడుగు జీవులకు జూటా హామీలు.. ఇదీ రేవంత్ పాలన అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దేవరకొండలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వంద రోజుల హామీ అమలు కాలేదు.. విద్యార్థి భరోసా కార్డు రాలేదు.. స్కూటీ, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.. నిరుద్యోగ భృతి అమలు పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులెత్తేశారు అని హరీశ్‌రావు తెలిపారు. ఎన్నికల ముందు ప్రియాంక, రాహుల్, రేవంత్ ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారు.. ఒక్క డీఏ కూడా రిలీజ్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వలేదు. మెరుగైన పీఆర్‌సీని ఉద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యావంతులు, నిరుద్యోగుల్లారా.. ఆలోచన చేసి ఓటు వేయాలి.. మీ ఓటుతో గుణపాఠం చెప్పండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు రాకేష్ రెడ్డిని గెలించాలి అని హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్‌కు ఓటేయడమంటే కాంగ్రెస్ మోసాన్ని బలపరిచినట్లవుతుంది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయి. యాజమాన్యాలు, విద్యావంతులు ఆలోచన చేసి ఓటు వేయాలి. జర్నలిస్టులకు వంద కోట్లు ఇస్తామని, వంద పైసలు కూడా ఇవ్వలేదు. వంద పైసలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలంటే? రాకేష్ రెడ్డిని గెలిపించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి కానిలాల్ నాయక్ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం దేవరకొండకు హరీశ్‌రావుకు చేరుకుని రవీంద్ర కుమార్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ఫెడెక్స్ పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మొద్దు..

### ప్రజలకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సూచన



హైదరాబాద్,నేటిధాత్రి:
ఇటీవల ఫెడెక్స్ కొరియర్ పేరుతో చాలా మందికి కాల్స్ వస్తున్నాయి. ఆధార్ నెంబర్‌తో పార్సిల్ వచ్చిందని.. అందులో అక్రమంగా రవాణా చేస్తున్న మాదక ద్రవ్యాలు పట్టుబడ్డాయని భయాందోళనకు గురి చేస్తున్నారు. డ్రగ్స్ రవాణా కేసులో శిక్షలు కఠినంగా ఉంటాయని.. కేసుల నుంచి తప్పించుకునేందుకు రూ.లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా ఎందరో సైబర్ నేరగాళ్ల బారినపడి లక్షల్లో సొత్తును నష్టపోయారు.

ఈ క్రమంలో తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఫెడెక్స్ పార్సిల్స్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ని నమ్మొద్దని.. పోలీసులమని చెప్పగానే భయపడి డబ్బులు ఇవ్వొద్దని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానం వచ్చినా.. మోసపోయినా వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

అయితే, సైబర్ నేరగాళ్ల బారినపడ్డ వారిలో ఎక్కువ మంది విద్యావంతులే ఉండడం ఆందోళనకరమన్నారు. సైబర్ నేరగాళ్లు మోసాలకు కొత్త కొత్త వాటిని ఎంచుకుంటున్నారన్నారు. ఇంతకు ముందు ఓటీపీ, ఓఎల్ఎక్స్, రెంట్ పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడ్డారన్న ఆయన.. తాజాగా ఫెడెక్స్ పేరుతో మోసాలకు తెరలేపారని చెప్పారు. తాము పోలీస్‌స్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని.. మీరు పంపిన పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు గుంజుతున్నారన్నారు. ఎవరూ పార్సిల్స్ పంపనప్పుడు ఎందుకు భయందేనికని ప్రశ్నించారు. మోసాల బారినపడుతున్న వారిలో విద్యావంతులే ఎక్కువ ఉన్నారన్నారు. అవతలి వ్యక్తులు భయపడితే భయపెడతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. అలాగే, పెట్టుబడులు పెడితే లక్షల్లో ఆదాయం వస్తుందని ఆశపడొద్దని సూచించారు. అన్ని వివరాలు తెలుసుకున్న తర్వాతే పెట్టుబడులు పెట్టడం మంచిదని చెప్పారు.

# కిర్గిజ్‌స్థాన్‌లోని విద్యార్థులను రప్పించండి

### ఎక్స్ వేదికగా హరీష్ రావు వినతి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కిర్గిజ్‌స్థాన్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కోరారు. అక్కడి వారిని క్షేమంగా రప్పించాలని అన్నారు. కిర్గిజ్‌స్థాన్ దేశంలో భారత్, పాకిస్తానీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని అక్కడి స్థానికులు దాడులకు తెగబడుతున్నారు. రాజధాని బిష్కెక్‌లో గత రెండు రోజులుగా స్థానికులు, విదేశీ విద్యార్థులకు మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. అక్కడ తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా చాలా మంది ఉన్నారు. తెలంగాణలోని విద్యార్థులు కూడా చదువుతున్నారు. అక్కడ ఉన్న పరిస్థితులపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఓ ట్వీట్ చేశారు. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లోని భారతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న హింసాత్మక సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. హింసలో పలువురు భారతీయ విద్యార్థులు గాయపడ్డారు. భారతీయ విద్యార్థులతోపాటు వివిధ దేశాల విద్యార్థులపై స్థానికులు దాడులు చేయడంతో పరిస్థితి దిగజారింది. కిర్గిజ్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రత కోసం వెంటనే పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయాన్ని, భారత ప్రభుత్వ అధికారులను గౌరవనీయులైన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌ని, బిష్కెక్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని కోరుతున్నాను. ఈ సంక్షోభాన్ని గట్టెక్కడానికి, విద్యార్థుల భద్రతపై వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడానికి దౌత్యపరంగా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకుననా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

## వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.


అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

### వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

### పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.




ఇజ్రాయెల్– హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్–ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

### అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**
**విటమిన్–ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**
**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**
**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**
**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**
**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**
**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.


కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.





# సత్యభామ ప్రమోషన్స్

టాలీవుడ్ బ్యూటీ కాజల్ అగర్వాల్  త్వరలోనే సత్యభామ గా అలరించేందుకు రెడీ అవుతుందని తెలిసిందే. సుమన్ చిక్కాలా డైరెక్షన్‌లో  60గా వస్తోన్న ఈ మూవీ మే 24న థియేటర్లలో సందడి చేయనుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో కాజల్ అండ్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రమోషనల్ ఇంటర్వ్యూలో కాజల్ తనకిష్టమైన హీరోలెవరో చెప్పింది. మీ ఫేవరేట్ కోస్టార్లు ముగ్గురు లేదా మీకు వెంటనే ఫోన్ చేయాలనిపిస్తే ఏ హీరోలకు చేస్తారని కాజల్ అగర్వాల్‌ను యాంకర్ అడిగాడు. దీనికి కాజల్ స్పందిస్తూ.. బాలకృష్ణ, నాగార్జున, రాంచరణ్ అంటూ సమాధానమిచ్చింది. ఈ వీడియో ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. అంతేకాదు రాంచరణ్ ఆల్‌రౌండర్ అంటూ కితాబిచ్చింది. జనతాగ్యారేజ్ సినిమాలో స్పెషల్ సాంగ్ చేయడానికి కారణం తారక్ అని చెప్పుకొచ్చింది కాజల్ అగర్వాల్. సత్యభామ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ గ్లింప్స్.. నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన నవీన్‌చంద్ర, కాజల్ జర్నీతో శ్రేయాఘోషల్ మృదువైన వాయిస్‌తో సాగే కల్లారా సాంగ్ నెట్టింట మంచి స్పందన రాబట్టుకుంటోంది. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని శశి కిరణ్ టిక్కా నిర్మిస్తున్నారు.. మేకర్స్ రీసెంట్‌గా కాజల్ స్టైలిష్ గన్ లోడ్ చేసి పేలుస్తున్న విజువల్స్‌తో డిజైన్ చేసిన వీడియో ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో కాజల్ భయంతో పరిచయం లేని సత్యభామ అనే పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నట్టు గ్లింప్స్, టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్



# పాయల్ రాజ్‌పుత్‌కు వేధింపులు.

ఆర్‌ఎక్స్ 100 సినిమాతో టాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది పాయల్ రాజ్‌పుత్ ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. మళ్లీ చాలా కాలం తర్వాత ఆర్‌ఎక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతి డైరెక్షన్‌లో తెరకెక్కిన మంగళవారం సినిమాతో సూపర్ బ్రేక్ అందుకుంది. అయితే నిర్మాతల నుంచి వేధింపులు ఎదురవుతున్నాయంటూ ఓ వార్తను షేర్ చేసి.. అందరినీ షాక్‌కు గురిచేసింది పాయల్ రాజ్‌పుత్. ఇంతకీ విషమేంటనుకుంటున్నారా..? పాయల్ రాజ్‌పుత్ రక్షణ  టైటిల్‌తో నటించిన సినిమానే ఈ వేధింపులకు కారణం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది పాయల్ రాజ్‌పుత్. 2019-2020లో రక్షణ సినిమా షూట్ చేశారు. ఈ మూవీ ఒరిజినల్ టైటిల్ 5%ఔం%. విడుదల ఆలస్యమైంది. ఇప్పుడు వాళ్లు (నిర్మాతలు) నా పెండింగ్ బకాయిలను చెల్లించకుండానే ప్రమోషనల్ క్యాంపెయిన్‌లో పాల్గొనాలని ఒత్తిడి చేస్తూ.. లాభాలు పొందాలని చూస్తున్నారు. ముందుగా తీసుకున్న కమిట్‌మెంట్స్ కారణంగా నేను అందుబాటులో లేనని నా టీం నిర్మాతలకు తెలియజేసింది. కానీ వాళ్లు తెలుగు సినీ పరిశ్రమ నుంచి నన్ను నిషేధించాలని చూస్తున్నారు. నా రెమ్యునరేషన్‌ను సెటిల్ చేయకుండానే.. నా అనుమతి లేకుండా సినిమా విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నారని.. దీనిపై మేము న్యాయపరంగా చర్యలు తీసుకోవాలనుకుంటున్నామని పోస్ట్ చేసింది. పాయల్ రాజ్‌పుత్ ప్రస్తుతం తమిళంలో గోల్‌మాల్, ఏంజెల్ తెలుగులో కిరాతక చిత్రాల్లో నటిస్తోంది.


# డేంజరస్ విలన్ వచ్చేసాడు..

## 'మిరాయ్' నుంచి మంచు మనోజ్ గ్లింప్స్ రిలీజ్

ఈరోజు యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో పాటు టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ పుట్టినరోజు అన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. అయితే మనోజ్ బర్త్‌డే సందర్భంగా ఆయన సినిమాకు సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. హను-మాన్' వంటి బ్లక్ బస్టర్ తర్వాత టాలీవుడ్ యువకథానాయకుడు తేజ సజ్జా నటిస్తున్న తాజా చిత్రం మిరాయ్  మిరాయ్ అంటే ఫ్యూచర్ అని అర్థం. ఈ సినిమాకు ఈగల్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తుండగా భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు మనోజ్ పుట్టినరోజు కానుకగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేశారు మేకర్స్. ఈ గ్లింప్స్ చూస్తే.. బ్లాక్ స్వార్డ్ అనే పాత్రలో మనోజ్ నటిస్తుండగా.. అత్యంత ప్రమాదకరమైన విలన్‌గా కనిపించబోతున్నాడు. ఇక చాలా రోజుల తర్వాత కొత్త లుక్‌లో దర్శనమిచ్చాడు మంచు మనోజ్. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మౌర్య సామ్రాజ్యపు రాజైన అశోకుడు కళింగ యుద్ధం అనంతరం పశ్చాతాపంతో యోగిగా మారతాడు. అయితే అశోకుడిని యోగిగా మార్చిన ఓ అపార గ్రంథం ప్రస్తుతం ఆపదలో ఉంటుంది. తొమ్మిది గొప్ప గ్రంథాలతో సిద్ధం చేసిన ఆ అపార గ్రంథాన్ని దక్కించుకోవడం కోసం కొందరు దుండగులు ప్రయత్నిస్తుంటారు. అయితే ఈ గ్రంథాలను కాపాడడం కోసం ఒక యోధుడు ఉంటాడు. ఆ యోధుడే తేజ సజ్జా. ఇక గ్రంథాలను కాపాడడానికి తేజ ఏం చేశాడు. మంచు మనోజ్ పాత్ర ఏంటి అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# దేవర నుంచి కొత్త పోస్టర్ రిలీజ్

జూనియర్ ఎన్టీఆర్ హీరోగా చేస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ  ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ 'దేవర'తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఈ సినిమా రెండు భాగాలుగా రానుండగా.. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. అయితే నేడు తారక్ పుట్టినరోజు సందర్భంగా ఇప్పటికే దేవర నుంచి ఫస్ట్ సింగిల్ ఫియర్() సాంగ్ విడుదల చేశారు. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి తారక్‌కు బర్త్ డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్‌లో ఎన్టీఆర్ సముద్రం ఒడ్డున కూర్చొని పిల్లలతో ముచ్చట పెడుతున్నట్లు ఉంది.







# 'ప్లే ఆఫ్స్' మ్యాచ్‌లకు వాన ముప్పు..

ఐపీఎల్ పదిహేడో సీజన్ చివరి దశకు చేరింది. దాంతో, ప్లే ఆఫ్స్‌కి చేరిన నాలుగు జట్లు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈ సమయంలో మైదానంలో ఆటగాళ్ల మెరుపులు ఏమోగానీ వరుణుడి దే పైచేయి అవుతోంది. గత మూడు మ్యాచులకు వర్షం అంతరాయం కలిగించగా.. రెండిటినీ రద్దు చేశారు. దాంతో, నాకౌట్ మ్యాచ్‌లకు క్వాలిఫై అయిన జట్ల ఆటగాళ్లు కలవరపడుతున్నారు. మరోవైపు ఫ్యాన్స్ సైతం రిజర్వ్ డే ఉంటుందా? లేదా? అని చర్చించుకుంటున్నారు. వాన అడ్డుపడే అవకాశ ఉన్న నేపథ్యంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది.

పదిహేడో సీజన్‌లో ప్లే ఆఫ్స్ బెర్తులతో పాటు క్వాలిఫయర్, ఎలిమినేటర్ పోరులో తలపడేది ఎవరో తేలిపోయింది. మే 21న క్వాలిఫయర్, మే 22న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు వర్షం అంతరాయం కలిగించే చాన్స్ ఉంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే టోర్నీ ఆసాంతం అద్భుతంగా ఆడిన ఆ జట్ల టైటిల్ కల కల్లలైనట్టే. అందుకని ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు బీసీసీఐ రిజర్వ్ డేను కేటాయించింది.



### మరుసటి రోజు యథావిధంగా..

మే 21 నుంచి మే 26 వరకు అహ్మదాబాద్, చెన్నైలో జరిగే ఈ మ్యాచ్‌లు రద్దయ్యే చాన్స్ లేదు. వర్షం అంతరాయం కలిగిస్తే మరుసటి రోజు యథావిధంగా మ్యాచ్‌లను నిర్వహించేందుకు బీసీసీఐ, ఐపీఎల్ మేనేజ్‌మెంట్ సిద్ధంగా ఉంది. మే 21న జరిగే క్వాలిఫయర్ 1లో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్తుంది. అనంతరం మే 22న జరిగే ఎలిమినేటర్‌లో రాజస్థాన్ రాయల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఢీకొంటాయి. క్వాలిఫయర్‌లో ఓడిన టీమ్ ఈ మ్యాచ్ విజేతతో అమీతుమీ తేల్చుకోనుంది. మే 26న చెన్నైలో టైటిల్ పోరు జరుగనుంది. ఈసారి అయినా కొత్త చాంపియన్ చూస్తామా?, మాజీ చాంపియన్లనే ట్రోఫీ వరించనుందా? అనేది మరో ఆరు రోజుల్లో తేలిపోనుంది.

## కుమారుడితో కలిసి ఓటేసిన క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్



సార్వత్రిక ఎన్నికలకు ఐదో దశ పోలింగ్ కొనసాగుతున్నది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్.. సాయంత్రం 6 గంటలకు ముగియనుంది. ఈ నేపథ్యంలో సామాన్య ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు సైతం ఉదయమే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత క్రికెట్ దిగ్గజం, ఎన్నికల ప్రచారకర్త సచిన్ టెండూల్కర్ సైతం ఓటు వేశారు. ముంబైలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద కుమారుడు అర్జున్ టెండూల్కర్ తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అభ్యర్థించారు.

కాగా, ఎన్నికల ప్రక్రియలో ఓటరు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు క్రికెట్ దిగ్గజం సచిన్‌ను భారత ఎన్నికల సంఘం 'ఎన్నికల ప్రచారకర్త'గా నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గతేడాది ఆగస్టులో ఒప్పందం కుదుర్చుకుంది. యువ ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎన్నికల సంఘం భావిస్తోంది.

# తొలిసారి వరల్డ్ కప్ బెర్త్..

## కెనడా కుర్రాళ్లు సత్తా చాటేనా..?



ప్రతిష్ఠాత్మక టీ20 వరల్డ్ కప్ పోటీలకు ఇంకా పది రోజులే ఉంది. ఇప్పటికే దాదాపు అన్ని జట్లు తుది స్క్వాడ్‌ను ప్రకటించేశాయి. తాజాగా మొదటిసారి పొట్టి వరల్డ్ కప్ ఆడబోతున్న కెనడా సైతం తుది స్క్వాడ్‌ను ప్రకటించింది. సోమవారం ఆదేశ క్రికెట్ బోర్డు సాద్ బిన్ జాఫర్ కెప్టెన్‌గా 15మందితో కూడిన బృందాన్నిఎంపికచేసింది. ఈ మోగా టోర్నీలో సీనియర్ల కంటే కుర్రాళ్లపైనే సెలెక్టర్లు నమ్మకం పెట్టుకున్నారు. అందుకనే కాబోలు తుది బృందంలోని 10 మంది 30 ఏండ్ల వయసులోపు వాళ్లు కాగా.. మిగతా ఐదుగురు 35 ఏండ్లు పైబడ్డవాళ్లు. స్పిన్ ఆల్‌రౌండర్ అయిన సాద్ బిన్ నేతృత్వంలో కుర్రాళ్లు సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.

### ఆతిథ్య అమెరికాతో..

అంతర్జాతీయ క్రికెట్‌లో బుడిబుడి అడుగులు వేస్తున్న కెనడా ఐసీసీ టోర్నీకి అర్హత సాధించడమే గొప్ప విషయం. తొలిసారి టీ20 ప్రపంచకప్ ఆడుతున్న కెనడా గ్రూప్ 'ఏ' లో ఉంది. భారత్, అమెరికా, ఐర్లాండ్, పాకిస్థాన్ జట్లు సైతం ఇదే గ్రూప్‌లో ఉన్నాయి. జూన్ 1న జరిగే ఆరంభ పోరులో ఆతిథ్య అమెరికాతో కెనడా ఢీకొననుంది.

**కెనడా వరల్డ్ కప్ స్క్వాడ్ :** సాద్ బిన్ జాఫర్(కెప్టెన్), అరోన్ జాన్సన్, డిలాన్ హేలింగర్, దిల్‌ప్రీత్ బజ్వా, హర్ష్ థకెర్, జెరెమి గోర్డన్, జునైద్ సిద్దిఖీ, ఖలీమ్ సనా, కన్వర్పల్ తథ్గుర్, నవ్‌నీత్ ధలివాల్, నికోలస్ కిర్టన్, పర్గత్ సింగ్, రవీందర్‌పాల్ సింగ్, రయ్యన్‌ఖాన్ పఠాన్, శ్రేయాస్ మొవ్వ.

## సఫారీ సిరీస్‌కు కొత్త కెప్టెన్




టీ20 వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వెస్టిండీస్ కీలక పోరుకు సిద్ధమైంది. మెగా టోర్నీకి ముందు దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల పొట్టి సిరీస్ ఆడనుంది. స్వదేశంలో జరిగే సఫారీ ఫైట్ కోసం కరీబియన్ సెలెక్టర్లు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేశారు. రెగ్యులర్ సారథి రొవ్‌మన్ పావెల్ స్థానంలో బ్రాండన్ కింగ్ కు పగ్గాలు అప్పగించారు. 15 మంది బృందలో ఎవరెవరు ఉన్నారంటే..

### అంటిగ్వాలో క్యాంప్..

రెండుసార్లు పొట్టి ప్రపంచకప్‌ను ఎగరేసుకుపోయిన వెస్టిండీస్ మూడో ట్రోఫీపై కన్నేసింది. అమెరికాతో పాటు ఆతిథ్యమిస్తున్న విండీస్ సొంత గడ్డపై కప్పు కొట్టేందుకు భారీగానే సన్నద్ధమవుతోందని హెడ్‌కోచ్ డారెన్ సమీ తెలిపాడు. 'ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత మేము జట్టుగా ఒక్క మంచి సిరీస్ ఆడలేదు. అయితే.. అంటిగ్వాలో కఠినమైన క్యాంప్‌లో ఆటగాళ్లు పాల్గొన్నారు. ఐపీఎల్ నుంచి వచ్చిన ఆటగాళ్లు వరల్డ్ కప్ పోటీలకు సన్నద్ధమయ్యేందుకు సఫారీ సిరీస్ ఉపయోగపడనుంది' అని సమీ వెల్లడించాడు.

వెస్టిండీస్, దక్షిణాఫ్రికాల మధ్య మే 24న తొలి టీ20 షురూ కానుంది. మే 27న ఆఖరి మ్యాచ్ అవ్వగానే విండీస్ బృందం టీ20 వరల్డ్ కప్ వామప్ మ్యాచ్‌లకు సిద్ధమవుతుంది. మే 30వ తేదీన జరిగే వామప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో కరీబియన్ జట్టు తలపడనుంది.

వెస్టిండీస్ స్క్వాడ్ : బ్రాండన్ కింగ్(కెప్టెన్), రోస్టన్ ఛేజ్, అలిక్ అథనజె, జాన్సన్ చార్లెస్, అండ్రే ఫ్లెచర్, మాథ్యూ ఫొర్డే, జేసన్ హోల్డర్, అకీల్ హొసేన్, షమర్ జోసెఫ్, కైల్ మేయర్స్, ఒబెడ్ మెక్‌కాయ్, గుడకేశ్ మోతీ, రొమారియో షెఫర్డ్, హెడేన్ వాల్ష్.




## ఆ మ్యాచ్ టికెట్ పైసలు వాపస్

ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ చేజేతులా క్వాలిఫయర్ 1లో ఆడే చాన్స్ కోల్పోయింది. వరుసగా నాలుగు ఓటములతో నిరాశపరిచిన రాజస్థాన్‌కు 'ప్లే ఆఫ్స్' చేరిన సంతోషం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ఫ్రాంచైజీ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పింది. వర్షం కారణంగా రద్దయిన 'గువాహటి' మ్యాచ్ టికెట్ల పైసల్ని వాపస్ చేస్తున్నట్టు ప్రకటిచింది. దాంతో, 'హమ్మయ్యా.. మన పైసలు మనకు వస్తున్నయ్' అంటూ ఫ్యాన్స్ మస్త్ ఖుషీ అవుతున్నారు.

పదిహేడో సీజన్ ఆరంభంలో అదరగొట్టిన రాజస్థాన్ ఆ తర్వాత డీలా పడింది. వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓడి టాప్ 3కి పరిమితమైంది. ఇక చివరిదైన లీగ్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై గెలవాలనుకున్న సంజూ సేనకు వరుణుడు షాకిచ్చాడు. దాదాపు మూడున్నర గంటల తర్వాత టాస్ వేసి 7 ఓవర్ల మ్యాచ్ ఉంటుందని అంపైర్లు చెప్పిన కాసేపటికే వాన అందుకుంది.

దాంతో, అంపైర్లు ఇక ఆట సాధ్యం కాదని ఇరుజట్లకు ఒక్కో పాయింట్ కేటాయించారు. రాజస్థాన్ 17 పాయింట్లు సాధించినా నెట్‌రన్ రేటులో ముందున్న సన్‌రైజర్స్ రెండో స్థానంలో నిలిచింది. మే 22న జరిగే ఎలిమినేటర్‌లో రాజస్థాన్ జట్టు ఆర్సీబీతో తలపడనుంది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో ఓడితే సంజూ సేనకు ఇంటిదారి తప్ప వేరే దారిలేదు. అందుకని రాజస్థాన్ టీమ్ ఈ మ్యాచ్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనుంది.

# రోహిత్ మాటల్ని రికార్డు చేయలే..

## స్టార్ స్పోర్ట్స్ వాదన నిజమేనా..?



ఐపీఎల్ పదిహేడో సీజన్ అందరికీ ఎలా ఉన్నా ముంబై ఇండియన్స్ మాజీ సారథి రోహిత్ శర్మ కెరీర్‌ను మాత్రం ప్రశ్నార్థకంలో పడేసింది. అసలే కెప్టెన్ నుంచి ఆటగాడిగా పరిమితమైన హిట్‌మ్యాన్‌ను ఒక వీడియో చిక్కుల్లో పడేసింది. తాను రికార్డు చేయవద్దని కోరినప్పటికీ స్టార్ స్పోర్ట్స్ వినలేదని, తన గోప్యత ను దెబ్బతీసేందుకు ప్రయత్నించారని రోహిత్ ఆరోపించాడు. అయితే.. సంస్థ స్టార్ స్పోర్ట్స్ మాత్రం తామే ఏమీ ఉద్దేశపూర్వకంగా ఆ వీడియో రికార్డు చేయలేదని క్లారిటీ ఇచ్చింది. 'సీనియర్ ఆటగాడైన రోహిత్ తన స్నేహితులతో సంభాషిస్తూ మా కంట పడ్డాడు. దాంతో, అతడి వైపు కెమెరా తిప్పాం. అంతేతప్ప రోహిత్ మాటల్ని ప్రత్యేకంగా మేము రికార్డు చేయలేదు. అతడి గోప్యతకు భంగం కలిగించలేదు' అని స్టార్ స్పోర్ట్స్ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. మరి.. ఇప్పుడు రోహిత్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

మే 11న కోల్‌కతా నైట్ రైడర్స్ తో మ్యాచ్ అనంతరం ఆ జట్టు అసిస్టెంట్ కోచ్‌అభిషేక్ నాయర్ తో హిట్‌మ్యాన్ మాట్లాడాడు. ఆ వీడియోలో అతడు పరిస్థితులు మారాయి. ముంబైతో తన భవిష్యత్ గురించి అతడితో చర్చించాడు. ఆ సంభాషణ వీడియో నెట్టింట తెగ తిరగడంతో.. అతడు ముంబైని వీడుతాడనే వార్తలు జోరందుకున్నాయి. ఆ తర్వాత మే 15న లక్నో పేసర్ ధవల్ కులకర్ణి తో రోహిత్ మాట్లాడుతున్నాడు. కెమెరావాళ్లను గమనించిన అతడు ఆడియో ఆఫ్ చేయాలని కోరాడు. 'దయచేసి ఆడియో రికార్డు ఆఫ్ చేయండి. ఇప్పటికే ఒక ఆడియో నన్ను ఇబ్బందుల్లో పడేసింది' అని రోహిత్ వాళ్లతో అన్నాడు.

### పాండ్యా సారథ్యంలో..

ఐపీఎల్ గొప్ప కెప్టెన్లలో ఒకడైన రోహిత్ ఈసారి కెప్టెన్సీ లేకుండా ఆడాడు. ముంబైకి ఐదు ట్రోఫీలు అందించిన హిట్‌మ్యాన్ పదిహేడో సీజన్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలో మైదానంలోకి దిగాడు. ఫ్రాంచైజీ నిర్ణయంతో బాధపడినప్పటికీ అదేదీ కనిపించకుండా ముంబైకి శుభారంభాలు ఇచ్చాడు.

వాంఖడేలో చెన్నై సూపర్ కింగ్స్‌పై శతక గర్జన చేసిన రోహిత్.. ఆఖరి మ్యాచ్‌లోనూ అర్ధ సెంచరీతో మెరిశాడు. అయితే.. ఈ ఏడాది మూడంటే మూడు విజయాలకే పరిమితమైన ముంబై ప్లే ఆఫ్స్ నుంచి వైదొలిగింది. దాంతో, రోహిత్ ఇక టీ20 వరల్డ్ కప్‌పై దృష్టి పెట్టనున్నాడు. అతడితో పాటు మరికొందరు మే 25న న్యూయార్క్ విమానం ఎక్కనున్న విషయం తెలిసిందే.

# ఉంటామా ఊడుతామా..
# అధికారుల్లో టెన్షన్ పుట్టిస్తున్న జూన్ 4

- ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ జోక్యం పెరిగే అవకాశం
- ఆలోపే వ్యవహారాలు చక్కబెట్టుకునే పనిలో అధికారులు
- ఎక్కడ చూసినా..బదిలీలు తప్పవనే చర్చ



**డెస్క్, నేటిధాత్రి:**
ఇంకో పదిహేను రోజుల్లో ఇక్కడ ఉంటామా? మారిపోతామా? ఉన్నప్పుడే అన్ని పనులు చక్కబెట్టుకోవాలనే ధోరణితో కొందరు పోలీసులు జూన్ 4వ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొంత మంది ఐపీఎస్, డీఎస్పీలతో పాటు ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, కానిస్టేబుల్స్‌ను బదిలీ చేశారు. ఇందులో భాగంగానే ట్రై పోలీస్ కమిషనరేట్లకు కొత్త బాస్‌లు వచ్చారు. ఇంతలోనే పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. రాచకొండ కమిషనర్‌తో పాటు హైదరాబాద్‌లో కొందరు అదనపు పోలీస్ కమిషనర్లు ఎన్నికల నియమావళిలో భాగంగా బదిలీ చేశారు. రాచకొండ కమిషనర్ మినహా హైదరాబాద్‌లో ఖాళీ అయిన పోస్టులలో కొత్తవారిని నియమించలేదు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడిన మరుసటి రోజు ఎన్నికల కోడ్ ముగుస్తుంది. అధికార పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుల సూచనలు, ఎమ్మెల్యేల సూచనలతో కొత్త అధికారులు చాలా చోట్ల బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఎవరు ఎక్కడ ఎన్నిరోజులు ఉంటారనే విషయంలో ఇప్పుడు అధికారులకు స్పష్టత లేదు. దీంతో కొందరు అధికారులు తమ దృష్టికి వచ్చిన కేసులు, ఇప్పటికే ఒప్పందాలు చేసకున్న కేసులను త్వరగా ముగించుకొని అందులో ఏమైనా ఆర్థిక వ్యవహారాలు ఉంటే సర్దుబాటు చేసుకొని బదిలీలకు సిద్ధంగా ఉండాలని చూస్తున్నారు. కమిషనర్లపై ఒత్తిళ్లు తెచ్చే అవకాశం ఈ ఆరు నెలల సమయంలో ట్రై పోలీస్ కమిషనరేట్లలో పనిచేసే సీఐలు, ఎస్సైలపై వివిధ ఆరోపణలు రావడంతో బదిలీ, సస్పెన్షన్ వేటు పడ్డాయి. మరికొందరు ఏసీబీకి కూడా పట్టుబడ్డారు. హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్లలో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా చాలా మందికి ఇన్‌స్పెక్టర్ స్థాయి పోస్టింగ్‌లు ఇచ్చారు. అయితే జూన్ 4వ తేదీ తరువాత స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు పెరిగే అవకాశాలు ఉన్నాయి. తమకు కావాల్సిన వారికి పోస్టింగ్‌లు ఇవ్వాలని కమిషనర్లపై ఒత్తిళ్లు తెచ్చేందుకు అవకాశం ఉందనే టాక్ పోలీస్ వర్గాలలో నడుస్తున్నది. ఈ క్రమంలోనే పోస్టింగ్ ఉంటుందా? లేదా? అని కొందరు అధికారులలో సందిగ్ధత నెలకొన్నది. నిజాయితీ, ప్రతిభ ఆధారంగా పోలీస్ కమిషనర్లు కొంత మంది అధికారులను బదిలీ చేసేందుకు ససేమెరా అనే అవకాశాలు ఉన్నాయి. అలాంటి అధికారులు పూర్తి ధీమాతో ఉన్నారు. ఊహించని విధంగా మంచి ఠాణాలకు ఎస్‌హెచ్‌ఓలుగా పోస్టింగ్‌లు రావడం, దీపం ఉన్నప్పుడు చక్కబెట్టుకోవాలనే ధోరణితో ఉండే వారు కొందరుంటారు. అలాంటి వారు మాత్రం జూన్ 4వ తేదీ లోపు ఏమైనా ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలుంటే త్వరగా పూర్తి చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. ఇదిలాఉండగా ఉన్నతాధికారుల్లోనూ కొందరు మారే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతున్నది. జూన్ 4వ తేదీ తరువాత ఎంత మంది అధికారులు బదిలీ అవుతారు, ఎంత మంది అదే పోస్టులలో ఉంటారనే విషయంపై స్పష్టత వస్తుంది.

# లోయలోపడిన వ్యాన్ 17 మంది మృతి



**ఛత్తీస్‌గఢ్, నేటిధాత్రి:**
ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పికప్ వ్యాన్ అదుపుతప్పి 20 అడుగుల లోతున్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో సుమారు 17 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 25 మంది గాయాలపాలయ్యారు. కవార్ధాలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. సెమ్హారా గ్రామానికి చెందిన గిరిజనులు తునికాకు సేకరణ కోసం సమీపంలోని అడవికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న పికప్ వ్యాన్ కుక్‌దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహపానీ గ్రామ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా అదుపుతప్పి 20 అడుగుల లోతున్న లోయలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో 17 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. సుమారు 25 మంది గాయాలపాలయ్యారు. ప్రమాద సమయంలో వాహనంలో 35 నుంచి 45 మందిదాకా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు స్థానికుల సాయంతో క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.


# కొవాగ్జిన్ సైడ్ ఎఫెక్ట్స్‌పై స్టడీ రిపోర్టును తప్పుపట్టిన ఐసీఎంఆర్




**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
కొవాగ్జిన్‌టీకా వేసుకున్న వారిలో సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని, ఆ వ్యాక్సిన్ తీసుకున్నవారిలో 30 శాతం మందికి వేర్వేరు అనారోగ్య సమస్యలు వస్తున్నట్లు ఇటీవల బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఓ రిపోర్టును రిలీజ్ చేసింది. ఆ నివేదికను స్ప్రింగర్ నేచర్ అనే జర్నల్‌లో ప్రచురించిన విషయం తెలిసిందే. ఆ నివేదికపై ఇవాళ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసర్చ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ భల్ స్పందించారు. కొవాగ్జిన్ టీకా వాడకంపై ప్రచురించిన నివేదిను ఆయన తప్పుపట్టారు. స్టడీ కోసం వాడిన మెథడాలజీ, డిజైన్‌ను విమర్శించారు. జర్నల్‌లో వచ్చిన నివేదిక తప్పుదోవ పట్టించేలా ఉందని ఐసీఎంఆర్ డైరక్టర్ జనరల్ వెల్లడించారు. వ్యాక్సిన్ వేసుకున్న వారికి, వ్యాక్సిన్ వేసుకోని వారి మధ్య తేడాను ఆ స్టడీ తేల్చలేకపోయిందని భల్ ఆరోపించారు. అందుకే కోవిడ్ 19 వ్యాక్సినేషన్‌తో ఆ రిపోర్టును అనుసంధానం చేయలేమని ఆయన తెలిపారు. బీహెచ్‌యూ చేపట్టిన కొవాగ్జిన్ స్టడీకి తాము అనుసంధానం చేయలేదని, ఆ స్టడీ కోసం ఎటువంటి ఆర్థిక సాయం కానీ, సాంకేతిక సాయం కానీ అందించలేదని ఐసీఎంఆర్ వెల్లడించింది. కొవాగ్జిన్‌పై రిపోర్టు తయారు చేసిన రచయితలకు, ఆ జర్నలి ఎడిటర్‌కు లేఖ రాసినట్లు ఐసీఎంఆర్ డీజీ తెలిపారు. ఐసీఎంఆర్ గుర్తింపు ఇచ్చినట్లు ఉన్న అంశాన్ని ఆ నివేదిక నుంచి తొలగించాలని ఐసీఎంఆర్ డీజీ తన లేఖలో కోరారు. కొవాగ్జిన్ రిపోర్టుపై వివరణను కూడా పబ్లిష్ చేయాలని ఐసీఎంఆర్ ఆ జర్నల్‌ను కోరింది. లాంగ్ టర్మ్ సేఫ్ట్ అనాలసిస్ ఆఫ్ ద బీబీవీ 152 కరోనావైరస్ వ్యాక్సిన్ అనే పరిశోధన పత్రంపై విమర్శలు వచ్చాయి. వ్యాక్సిన్ తీసుకున్న ఏడాది లోపు మధ్యవయస్కులు, పెద్దలపై ఎటువంటి ఎఫెక్ట్స్ చూపించాయని స్టడీలో తేల్చారు. కొవాగ్జిన్ టీకా తీసుకున్న 926 మందిలో.. మూడవ వంతు ప్రజల్లో సెడ్ ఎఫెక్ట్స్ నమోదు అయినట్లు బీహెచ్‌యూ తన స్టడీలో పేర్కొన్నది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు మావోల దాడిలో జవాను మృతి

**ఛత్తీస్‌గఢ్, నేటిధాత్రి:**
ఛత్తీస్‌గఢ్ లో ఎన్‌కౌంటర్ జరిగింది. ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య సోమవారం ఉదయం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల ఘటనలో ఓ జవాను మృతి చెందగా.. మరో జవానుకు తీవ్ర గాయాలయ్యాయి. ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతంలో స్పెషల్ ఫోర్స్ అధికారులు యాంటీ నక్సల్ ఆపరేషన్ నిర్వహించారు. అడవిలో కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో వారికి మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో పోలీసులు, మావోల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల ఘటనలో సీఆర్‌పీఎఫ్ జవాన్ మృతి చెందగా.. మరో జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన్ని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. జవాను పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం అటవీ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది.



# కాలం చెల్లిన బెల్ 212 హెలికాప్టం



**టెహ్రాన్, నేటిధాత్రి:**
ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణించిన హెలికాప్టర్ చాలా పురాతనమైంది. బెల్ 212 హెలికాప్టర్.. బహుశా 1960 దశకంలో తయారైనట్లు తెలుస్తోంది. ఇరాన్ విప్లవోద్యమం కంటే ముందే ఆ హెలికాప్టర్‌ను అమెరికా వద్ద కొనుగోలు చేసినట్లు అంచనా వేస్తున్నారు. 1960 దశకం నుంచి ఆపరేటింగ్‌లో ఉన్న ఆ హెలికాప్టర్‌కు ప్రస్తుతం స్పేర్ పార్టులు దొరకడం కష్టమే. అయితే హెలికాప్టర్ కూలడానికి స్పేర్ పార్టులు దొరకకపోవడమే కారణమై ఉంటుందని అమెరికా మిలిటరీ విశ్లేషకుడు సెడ్రిక్ లీటన్ తెలిపారు. షా పాలన సమయంలో ఇరాన్‌లో బెల్ 212 హెలికాప్టర్‌ను ప్రవేశపెట్టారు. 1976లో దీన్ని కమర్షియల్ వాడకం కోసం తీసుకున్నారు. అమెరికా మిలిటరీలో కూడా ఆ హెలికాప్టర్‌ను వాడినట్లు తెలుస్తున్నది. 1960 నుంచి వాడకంలో ఉన్న ఆ హెలికాప్టర్లకు ప్రస్తుతం స్పేర్ పార్టులు దొరకవని మిలిటరీ విశ్లేషకుడు చెప్పాడు. ఇక వాయవ్య ఇరాన్‌లో గత కొన్ని రోజులుగా ఉన్న వెదర్ కూడా కీలక అంశంగా మారింది. దట్టమైన మంచు, వర్షం, అతిశీతల వాతావరణం వల్ల కూడా హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమై ఉంటాయని అంచనా వేస్తున్నారు. బెల్ హెలికాప్టర్ కంపెనీని ఇప్పుడు బెల్ టెక్స్‌ట్రాన్ అని పిలుస్తున్నారు. అయితే బెల్ 212 హెలికాప్టర్‌ను కెనడా మిలిటరీ కోసం 1960లో డెవలప్ చేశారు. యూహెచ్-1 ఇరోకుస్‌కు అప్‌గ్రేడ్‌గా దీన్ని తయారు చేశారు. కొత్త డిజైన్‌లో రెండు టర్బో ఇంజిన్లు ఉన్నాయి. 1971లో బెల్ హెలికాప్టర్‌ను అమెరికా, కెనడా మిలిటరీలో దత్తత తీసుకున్నాయి. బెల్ 212ను యుటిలిటీ హెలికాప్టర్‌గా పిలుస్తారు. అన్ని సందర్భాలకు తగినట్లు దీన్ని వాడుకోవచ్చు. ప్రయాణికులను తరలించేందుకు, ఏరియల్ ఫైర్‌ఫైటింగ్ కోసం, కార్గో, ఆయుధాల తరలింపుకు దీన్ని వాడుతుంటారు. అయితే ఇరాన్‌లో కూలిన ఆ హెలికాప్టర్ మోడల్‌ను ప్రభుత్వ ప్యాసింజెర్లను తీసుకెళ్లేందుకు డిజైన్ చేశారు. బెల్ 212 హెలికాప్టర్‌ను జపాన్ కోస్టుగార్డు, అమెరికా భద్రతా దళాలు, అగ్నిమాపక శాఖ వాడుతోంది. థాయిలాండ్ జాతీయ పోలీసులు కూడా దీన్నే వాడుతున్నారు. అయితే ఇరాన్ సర్కారు వద్ద ఎన్ని బెల్ 212 హెలికాప్టర్లు ఉన్నాయో తెలియదు. కానీ ఆదేశ వైమానిక దళం, నేవీ వద్ద 10 హెలికాప్టర్లు ఉన్నారు.


# అబిడ్స్‌లో ఘరానా మోసం
## అధిక వడ్డీ ఆశ చూపి రూ.200 కోట్లు మోసం



**హైదరాబాద్, నేటిధాత్రి:**
పాశి నోట సంపాదిస్తే బంగారు నోట తిన్నట్లుగా అధిక వడ్డీలకు ఆశపడి కొంతమంది ప్రైవేట్ ఫైనాన్స్‌లో కోట్ల రూపాయలు డిపాజిట్ చేస్తున్నారు. తీర సదరు సంస్థలు బోర్డు తిప్పేయడంతో లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. తాజాగా అధిక వడ్డీ ఆశ చూపి రూ. 200 కోట్లు కాగేజేసిన సంఘటన అబిడ్స్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..అబిడ్స్ లోని శ్రీ ప్రియాంక ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థ తమ వద్ద పెట్టుబడులు పెడితే ఎక్కువ వడ్డీ ఇస్తామని ఆశ చూపి 517 మంది బాధితుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి ముఖం చాటేసింది. దీంతో మోసపోయామని గుర్తించిన బాధితులు న్యాయం చేయాలని బషీర్‌బాగ్ సీసీఎస్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అంత్యక్రియల ఖర్చు 30 లక్షలు

- భరించలేక మృతదేహాల్ని వదిలేస్తున్న కుటుంబసభ్యులు
- కెనడాలో దయనీయ పరిస్థితులు
- పెరుగుతున్న అనాథ మృతదేహాలు



**ఒట్టావా, నేటిధాత్రి:**
తమ వారి అంత్యక్రియలను గౌరవంగా జరిపించి తుది వీడ్కోలు పలకాలని ప్రతి కుటుంబం అనుకుంటుంది. కానీ, కెనడాలో మాత్రం కొన్ని కుటుంబాలు అయిన వారి మృతదేహాలను అనాథ శవాలుగా వదిలేసే దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. భారీగా పెరిగిన అంత్యక్రియల ఖర్చులను భరించలేక మృతులు తమ వారేనని తెలిసినా మృతదేహాలను తీసుకోవడం లేదు. దీంతో దేశంలోని అన్ని ప్రావిన్సుల్లో అనాథ మృతదేహాల సంఖ్య పెరుగుతున్నది. అంటారియో ప్రావిన్సులో 2013లో 242 అనాథ మృతదేహాలను గుర్తించగా, 2023లో 1,183 గుర్తించారంటే పరిస్థితిఅర్థం చేసుకోవచ్చు. మృతుల వద్ద ఉన్న ఆధారాలతో కుటుంబసభ్యులను గుర్తించినా.. అంత్యక్రియల ఖర్చులు భరించలేక 2023లో 24 శాతం మృతదేహాలను తీసుకెళ్లలేదు. శ్మశాన వాటికల్లో మృతదేహాల ఖననానికి భారీగా డబ్బు చెల్లించాల్సి వస్తున్నది. అంత్యక్రియల ప్రక్రియకు కూడా ఖర్చులు పెరిగిపోయాయి. ఒక్కో ప్రాంతంలో ఈ ఖర్చు ఒక్కోలా ఉంది. గ్రేటర్ టొరంటో నగరంలో అయితే అంత్యక్రియల ఖర్చు దాదాపుగా 34 వేల డాలర్లు అవుతున్నది. అంటే, మన కరెన్సీలో అక్షరాల రూ. 27 లక్షలు. దీనికి అదనంగా వ్యాన్, ఇతర ఖర్చులు కలిపి మొత్తం రూ. 30 లక్షలు అవుతున్నది. ఈ ఖర్చును భరించలేని కుటుంబాలు తమ వారి మృతదేహాలను బయటే వదిలేస్తున్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999